

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

**వంట నూనెల కొరత**



## ప్రజల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదు -సీఎం దిశానిర్దేశం



అమరావతి, మార్చి 12: ప్రజల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిబంధనల అమలులో కఠినంగా ఉండాలని వారికి ఆయన సూచించారు. గురువారం రాజధాని అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో.. శాంతిభద్రతల అంశంపై జిల్లా ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రతీ ప్రాణమూ విలువైనదే.. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం లాంటి కొన్ని జిల్లాల్లో చేపడుతున్న ఉత్తమ విధానాలు ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించాలని చెప్పారు.డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగానే వ్యవహరించాలని.. ఎవరైనా సరే ఉపేక్షించ వద్దన్నారు. బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్లు కొనుగోలుకు రూ.44 కోట్లు విడుదల చేస్తామన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల విషయంలో ఏపీ మరింత మెరుగు పడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లాంటి అంశాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని చెప్పారు. అనకాపల్లి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం తదితర జిల్లాల్లోని బ్లాక్ స్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. బ్లాక్ స్పాట్స్‌పై ఫోకస్ పెట్టండి.. ప్రమాదాల నివారణలో రిజల్ట్ కనిపించాలని దిశానిర్దేశం చేశారు.

## ఇంధన భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: మోదీ



భారతదేశ ఇంధన భద్రతా పరిరక్షణకు కేంద్రం కట్టుబడి ఉందని, ఇందుకు చేయాల్సినదంతా చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గురవారంనాడిక్కడ జరిగిన ఎన్ఎక్స్‌టీ సదస్సు లో ప్రధాని ప్రసంగించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇంధన రంగంలో ఇండియా స్వయం సమృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. 2014కు ముందు వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వ్‌లకు సంబంధించిన స్టోరేజీ కెపాసిటీ విషయంలో నిర్లక్ష్యం జరిగిందని, ఇప్పుడు మనవద్ద తగినన్ని నిల్వలు ఉన్నాయని మోదీ అన్నారు.మహాత్మాగాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం (దండి యాత్ర) 1930లో ఇదేరోజు ప్రారంభించారని, అది స్వాతంత్ర్య పోరాటంలో కీలకమైన మలుపు అని మోదీ గుర్తుచేశారు. ఇవాళ మనం కూడా 'వికసిత్ భారత్' కోసం సుదీర్ఘమైన, చారిత్రక ప్రయాణం సాగిస్తున్నామని అన్నారు. వికసిత్ భారత్ కల సాకారానికి ఇలాంటి కీలక సదస్సుల్లో జరిగే చర్చలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. కాగా, మూడురోజుల పాటు జరిగే గ్లోబల్ లీడర్‌షిప్ ఫోరం ఎన్ఎక్స్‌టీ సమ్మిట్-2026ను ఒక ప్రైవేటు మీడియా సంస్థ నిర్వహిస్తోంది.

## పెట్టుబడుల కోసం '3-సి' విధానం



పెట్టుబడుల సాధన కోసం జిల్లాల కలెక్టర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కలెక్టర్ల సమావేశంలో భాగంగా ఈ అంశంపై నిర్వహించిన సమీక్షలో దీనికోసం 'మూడు సి'ల విధానాన్ని అనుసరించాలని ఆయన సూచించారు. కమిట్మెంట్, కన్విన్స్, కో-ఆపరేట్ విధానంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. పెట్టుబడిదారులను అన్వేషించడం, పెట్టుబడులు పెట్టడానికి వారిని ఒప్పించడం, ఆ ప్రక్రియలో వారికి సహకరించడం వంటి పనులను కలెక్టర్లు చేయాల్సిఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలన్నారు. అయా సంస్థలు ఏ జిల్లాకు వస్తున్నాయో ఆ జిల్లా కలెక్టర్లు అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తలసరి కూడా పెరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు ఇప్పటికే సీనియర్ ఐఏఎస్ ను నియమించామని, వారివారి ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారిస్తారని చంద్రబాబు వివరించారు. అనుమతులు కూడా వేగంగా అందించేందుకు, పరిశ్రమలకు కావాల్సిన ఏర్పాట్లు చేసేందుకు కలెక్టర్లు, ప్రాంతాల అభివృద్ధి అధికారులు పనిచేయాలన్నారు.

## అమెరికాకు సహకరిస్తే దాడులు తప్పవు




టెహరాన్, టెల్ అవీవ్, వాషింగ్టన్ : తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హోర్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ వ్యాఖ్యానించారు. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు.

## మామిడి రైతులు బేజారు



సీమ ఎగుమతులకు ఇరాన్ సెగ అరటి పండ్లపైనా తీవ్ర ప్రభావం పశ్చిమాసియాలో రాజుకున్న యుద్ధ జ్వాలలు రాయలసీమ రైతాంగాన్ని తీవ్రంగా ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ కొనసాగిస్తోన్న దమనకాండతో హోర్ముజ్ జలసంధి మీదుగా రవాణా నిలిచిపోయింది. ఈ ప్రభావం ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన రైతులపై ప్రత్యక్షంగా పడుతోంది. చిత్తూరు జిల్లాలో సుమారు 1.10 లక్షల హెక్టార్లలో మామిడి సాగు చేస్తున్న 88,000 మంది రైతుల జీవనోపాధి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ముందుకు రాకపోవడంతో తోటల వద్దే పంట నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. మరోవైపు అనంతపురం, కడప జిల్లాల్లో అరటి ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. కువైట్, యుఎఇ, ఇరాన్, ఇరాక్, బ్రిటన్ దేశాలకు ప్రతిరోజూ వెళ్లాల్సిన 600 టన్నుల అరటి రవాణా ఆగిపోయింది. గల్ఫ్, యూరప్ దేశాలకు ఎగుమతి ఛార్జీలు ఏకంగా 500 శాతం పెరిగి 1,000 డాలర్ల నుండి 6,000 డాలర్లకు చేరాయి.


## విద్వేషదాడిపై సమగ్ర విచారణ



మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా, పలు పార్టీల డిమాండ్ ప్రస్తుతం భారతదేశంలో విద్వేషం లోతుగా పాతుకుపోయిందని, ఆ ప్రభావంతోనే తనపై హత్యాయత్నం జరిగిందని జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) అధ్యక్షులు ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. దాడి ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి జమ్మూలో ఒక వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపై హత్యాయత్నం జరగడం దేశవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. ఈ ఘటనపై గురువారం ఆయన జమ్మూలో విలేకరులతో మాట్లాడారు.

## హైజంప్‌లో క్లీన్‌స్వీప్

### 16 స్వర్ణ పతకాలతో టాప్‌లో భారత్



మహిళల 100మీ., 1500మీ., డిస్కస్ త్రో విభాగాల్లో పసిడి. ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్. న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ఫ్రిలో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. తొలిరోజు భారత్‌కు రెండు స్వర్ణపతకాలతో సహా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఫైనల్‌కు చేరి పతకాలు ఖాయం చేశారు. తొలిరోజు పోటీల్లో భాగంగా గురువారం జరిగిన హైజంప్‌లో భారత పారా అథ్లెట్లు పతకాలన్నీ సాధించి క్లీన్‌స్వీప్ చేశారు. పురుషుల హైజంప్ టి-42లో సైలేష్(1.84మీ.) స్వర్ణ పతకం కైవసం చేసుకోగా.. రామ్‌సింగ్ భారు(1.65మీ.), లోకేశ్ మాత్రా (1.60మీ.) రజత కాంస్య పతకాలను సాధించారు. హైజంప్ టి-44 విభాగంలో ప్రవీన్ కుమార్ స్వర్ణ పతకంతో సత్తా చాటాడు. 1.96మీ. జంప్ చేసి అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా.. ఉన్ని రేణు (1.86మీ.), బంటి (1.83మీ.) రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఇక మహిళల 100మీ. టి-35/టి-37 విభాగంలో ప్రీతిపాల్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. పురుషుల డిస్కస్ త్రో లోనూ భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విభాగంలో మూడు పతకాలూ భారత ఆథ్లెట్లకే దక్కాయి. ఎఫ్-11/ఎఫ్-12 విభాగంలో మోను 34.30మీ. త్రో చేసి ప్రథమ స్థానంలో నిలువగా.. ప్రవీణ్ శర్మ(32.90మీ.), సంజరు రెడ్డి నీలమ్ (30.15మీ.) రెండు, మూడు స్థానాలతో పతకాలను సాధించారు.

పల్లె వెలుగు

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్

**అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న కమ్మరి పార్వతమ్మ, డైరెక్టర్ శివ**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఎన్టీఆర్ జిల్లాలోని పెనుగంచిప్రోలులో వెలసిన మహిమాన్విత పుణ్యక్షేత్రం శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ గురువారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో పూజలు: చైర్‌పర్సన్ పార్వతమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా విశ్వబ్రాహ్మణ కులస్తులకు మెండుగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఆలయ పండితులు ఆమెకు వేద ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, డోన్ టీడీపీ సీనియర్ నాయకులు రమణాచారి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అమ్మవారి క్షేత్రంలో వీరికి ఆలయ మర్యాదలతో దర్శన భాగ్యం కల్పించారు. చైర్‌పర్సన్ రాకతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

# ఏపీలోని జెడ్పీలకు 13వ తేదీ తరువాత కొత్త సీఈఓల రాక

**జిల్లాల విభజన కూడా కొలిక్కి.**

**28 జిల్లాలకు కొత్త వారికి పోస్టింగ్ లు.**




**పల్లె వెలుగు అమరావతి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల విభజన కొలిక్కి వచ్చింది. ఈ నెల 13న కేబినెట్ సమావేశం తరువాత కొత్త జిల్లాల ప్రాతిపదికన సీఈఓలను ప్రభుత్వం నియమించనుంది. 28 జిల్లాలకు కొత్త సీఈఓలతో పాటు డిప్యూటీ సీఈఓలు, జీ.ఎస్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, డీ.ఆర్.డీ.ఏ పీడీలు, డ్వామా పీడీ ప్రభుత్వం నియమించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో సీఈఓ, డిప్యూటీ సీఈఓ పోస్టులకు ఫైనాన్స్ శాఖ అప్రూవల్ జరగనుంది. ఇవి అయ్యాక స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం వెళ్లనుంది. ఈ నెల 20 తరువాత సమగ్ర సమాచారం వెలుబడుతుందని విశ్వసనీయ సమాచారం.

# మహిళా శక్తి దేశాభివృద్ధికి ఎంతో ముఖ్యం

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**పల్లె వెలుగు న్యూఢిల్లీ.**

మహిళలు సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం న్యూ ఢిల్లీలోని సౌత్ అవెన్యూలో లోక్‌సభ సభ్యురాలు మంజుశర్మ నివాసంలో నిర్వహించిన రాష్ట్ర సేవికా సమితి మహిళాశాఖ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సేవికా సమితి మహిళలతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో ఉన్న పాత్రను ప్రశంసిస్తూ, మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు. మహిళా చైతన్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం అని పిలుపు నిచ్చారు. రాష్ట్ర సేవికా సమితి మహిళా శాఖ కార్యక్రంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఢిల్లీలో నిర్వాహకులకు అభినందించారు.

# పాణ్యంలో పండుగలా వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ వేడుకలు





**ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి. వైఎస్సార్ విగ్రహానికి నివాళులు.. పార్టీ జెండా ఆవిష్కరణ. పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమం ప్రారంభం.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాణ్యం నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో మిన్నంటాయి. కల్లూరు అర్బన్ పరిధిలోని 29వ వార్డులో కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఘనంగా వేడుకలు – సేవా కార్యక్రమాలు: తొలుత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కాటసాని ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ ప్రతి కార్యకర్త పేదల పక్షాన నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం, పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి చీరలను పంపిణీ చేశారు. పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. భారీగా తరలివచ్చిన నాయకులు: ఈ వేడుకల్లో కల్లూరు అర్బన్ పరిధిలోని 14 వార్డుల కార్పొరేటర్లు, వివిధ మండలాల నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని జై జగన్, జై కాటసాని నినాదాలతో హోరెత్తించారు.

# కర్నూలులో వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ వేడుకలు.. పార్టీ శ్రేణుల సంబరం

**జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎస్వీ మోహన్ రెడ్డి, బుట్టా రేణుక. ఘనంగా కేక్ కట్ చేసి, వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన ముఖ్య నేతలు. పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదన్, మేయర్ బి.వై. రామయ్య.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని కర్నూలు నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం (ఎస్వీ కాంప్లెక్స్) వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి, కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక, మరియు రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎస్.వి. విజయ మనోహరి సంయుక్తంగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.(ఘన నివాళులు – సంబరాలు: అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ ఆశయ సాధనలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. తరలివచ్చిన ప్రజాప్రతినిధులు: ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, నగర మేయర్ బి.వై. రామయ్య, పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, నగర కార్పొరేటర్లు మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నగరమంతా వైఎస్సార్‌సీపీ జెండాలతో రెపరెపలాడింది. కార్యకర్తల జై జగన్ నినాదాలతో పార్టీ కార్యాలయం పరిసర ప్రాంతాలు హోరెత్తాయి.

# విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరాలి







**ఉలిందకొండ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సెట్కూర్ సీఈవో డాక్టర్ కె. వేణుగోపాల్**

**వసతి గృహంలో మెనూ, సౌకర్యాల పరిశీలన.**

**జిల్లా కలెక్టర్ చొరవతో నిర్మిస్తున్న స్నానపు గదులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశం.**

**మార్చి నుండే పదో తరగతి బోధన అభినందనీయం.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సదుపాయాలను, అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని, రాబోయే తరానికి స్ఫూర్తిగా నిలవాలని కల్లూరు మండల ప్రత్యేక అధికారి, సెట్కూర్ సీఈవో డాక్టర్ కె. వేణుగోపాల్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 8 గంటలకు ఉలిందకొండలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో తనిఖీ: ఈ సందర్భంగా సీఈవో విద్యార్థినులతో నేరుగా ముచ్చటించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, శౌచాలయాల నిర్వహణపై ఆరా తీసి, అక్కడి వాతావరణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వసతి గృహం రికార్డులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వారి చొరవతో నిర్మితమవుతున్న 16 స్నానపు గదుల పనులను వేగవంతం చేసి, విద్యార్థినులకు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని వార్డెన్ కల్పనను ఆదేశించారు. పాఠశాలలో బహుమతుల ప్రదానం: అనంతరం ఉలిందకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసెంబ్లీలో ఆయన పాల్గొన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా 9వ తరగతి విద్యార్థులకు మార్చి నెల నుండే 10వ తరగతి పాఠ్యాంశాలను బోధించడం అభినందనీయమని కొనియాడారు. దీనివల్ల సిలబస్ సకాలంలో పూర్తయి, విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను ఒత్తిడి లేకుండా సమర్థవంతంగా రాయగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, వసతి గృహం వార్డెన్ కల్పన, మరియు సెట్కూర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా, తుంగభద్ర జలాలు సమృద్ధిగా ఉన్నా పంట కాలువలు లేక లక్షల ఎకరాలు నీటి కోసం ఎదురుచూపులు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**


పంట కాలువలు నిర్మిస్తే వచ్చే ఏడాదికే 5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సాధ్యం. రాయలసీమ ప్రాజెక్టుల పట్ల పాలకుల నిర్లక్ష్యంపై "తెలుసుకో నాయకాడ ఏది ముందో ఎరగరా..?" అంటూ పాలకులను ప్రశ్నిస్తూ సందేశాత్మక గీతాన్ని విడుదల చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి. దశాబ్దాలుగా సాగు, త్రాగు నీటి కోసం అల్లాడుతున్న రాయలసీమ గడ్డపై పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రజలలో చైతన్య స్ఫూర్తిని నింపేలా గేయాలను విడుదల చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి నేడు మరో గళాన్ని విప్పింది. ఈ సందర్భంగా రాయలసీమ రైతుల ఆవేదనను, పాలకుల ప్రాధాన్యత లోపాలను ఎండగడుతూ రూపొందించిన ఒక ప్రత్యేక ఆడియో గీతాన్ని నంద్యాల సమితి కార్యాలయంలో సమితి కోశాధికారి చెరుకూరి వెంకటేశ్వర నాయుడు తో గురువారం విడుదల చేసింది. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. "తెలుసుకో నాయకా.. ఏది ముందో ఎరగరా ? ప్రాధాన్యత పనులు పక్కన పెట్టి పాలన సాగిస్తే ప్రయోజనం




ఏమిరా ?" అంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు పొంతన లేదని సమితి కార్యవర్గ సభ్యులు విమర్శించారు. కృష్ణా నదిలో నీళ్లున్నా, ప్రాజెక్టులు పూర్తయ్యాయని పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నా, పొలాల దాకా నీరు చేరకపోవడానికి కారణం పంట కాలువల నిర్మాణం పూర్తికాకపోవడమేనని వారు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. గోదావరి - బనకచర్ల అనుసంధానం అంటూ కోటలు దాటే మాటలు చెబుతున్న పాలకులు, కనీసం గొంతెండిపోతున్న ప్రజలకు త్రాగునీరు కూడా అందించలేకపోవడం ఉట్టి ఎక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. తడారిన గొంతులు, ఎండిన పంట పొలాలు సీమ విషాదానికి నిదర్శనాలనీ.. త్రాగునీటి కోసం మహిళలు పడుతున్న మానసిక వేదనను ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి చూడాలని డిమాండ్ చేశారు. జలసంరక్షణ చేస్తేనే రాయలసీమకు వెలుగు అనీ.. పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కాలువల నిర్మాణం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే అది నిజమైన పాలన అనిపించుకుంటుందని హితవు పలికారు. రాయలసీమ ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి, పెండింగ్‌లో ఉన్న పంట కాలువల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాయలసీమ గుండెల్లో ఆశలు నింపేలా నిజమైన జలకళను తీసుకురావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, కృష్ణమోహన్ రెడ్డి, జానో జాగో మహబూబ్ భాష, నిట్టూరు సుధాకర్ రావు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్

**పెనుగంచిప్రోలులో ఘనంగా భవ్యశ్రీ-భవానీ శంకర్ల వివాహం.**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులోని వసంత విహార్ గార్డెన్స్ ఏసి ఫంక్షన్ హాల్ నందు గురువారం జరిగిన వివాహ వేడుకలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పాల్గొన్నారు. కల్లూరి శ్రీవాణి మరియు కల్లూరి కేశవాచారి దంపతుల కుమార్తె చి.సౌ. భవ్యశ్రీ మరియు చి. భవానీ శంకర్ ల వివాహ మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. వధూవరులకు ఆశీస్సులు: ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పార్వతమ్మ నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారు నూరేళ్లూ అన్యోన్యంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం వివాహానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు, బంధువులతో ఆమె ముచ్చటించారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ వివాహ వేడుకలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ తునికిపాటి శివ, ఫోరం ఫర్ డెమోక్రసీ ఏపీ కన్వీనర్ బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, మరియు సుతారు రాఘవేంద్ర తదితరులు పాల్గొని వధూవరులకు మంగళాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకకు విచ్చేసిన అతిథులకు కల్లూరి కేశవాచారి కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు.

# శివ భక్తుల సేవలో 'జి.ఎన్.ఆర్' ఆసుపత్రి.. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన







**పాదయాత్రికులకు సంజీవనిలా 'జి.ఎన్.ఆర్' సేవలు.. 16 ఏళ్లుగా నిరంతరాయం. ప్రతి ఏటా వెయ్యి కిలోమీటర్ల పైగా నడిచివచ్చే భక్తులకు బాసటగా నిలుస్తున్న డాక్టర్ నాగేశ్వరయ్య బృందం. ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు, ఆయింట్‌మెంట్లతో పాటు ఉచిత వైద్య సేవలు..**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు జి.ఎన్.ఆర్ చారిటబుల్ సొసైటీ కొండంత అండగా నిలుస్తోంది. కర్నూలు నగరం మీదుగా శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం భక్తులకు ఎంతో ఊరటనిస్తోంది. వైద్యులే కాదు.. తాము సేవకులం కూడా అని నిరూపిస్తూ జి.ఎన్.ఆర్ ఆసుపత్రి యాజమాన్యం సామాజిక బాధ్యతను చాటుకుంటోంది. వైద్య సేవలు - మానవత్వమే పరమార్థం: జి.ఎన్.ఆర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. నాగేశ్వరయ్య గారి నేతృత్వంలో గత 16 ఏళ్లుగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర వంటి సుదూర ప్రాంతాల నుండి వేల కిలోమీటర్లు నడిచి వచ్చే భక్తులకు పాదాల నొప్పులు, గాయాలు, గ్యాస్ మరియు ఇతర అనారోగ్య సమస్యల కోసం ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు, పెయిన్ రిలీఫ్ ఆయింట్‌మెంట్లను నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజ్‌మెంట్ ప్రతినిధి జి.ఎన్.ఆర్ కుమార్ మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుండి వస్తున్న భక్తులకు మన ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి వైద్య సేవలు అందించడం గర్వకారణమని, ఇది తమ అదృష్టమని పేర్కొన్నారు. వైద్యులతో పాటు ఆసుపత్రి సిబ్బంది అందరూ కలిసి భక్తుల యాత్ర సుఖమయం కావాలనే లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. భక్తుల అభినందనలు: ఎండ తీవ్రతను కూడా లెక్కచేయకుండా పాదయాత్ర చేస్తున్న తమకు ఈ వైద్య శిబిరం ఒక సంజీవనిలా పనిచేస్తోందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ స్థాయి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వరయ్య బృందాన్ని స్థానికులు మరియు భక్తులు వేనోళ్లా పొగుడుతున్నారు. పాల్గొన్న వారు: ఈ వైద్య శిబిరంలో మేనేజింగ్ డైరెక్టర్: జి. లక్ష్మీదేవి డి.ఎం.ఓ డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ వంశీకృష్ణ హాస్పిటల్ మేనేజర్: శివ హాస్పిటల్ సొసైటీ మేనేజర్: కుమార్ ల్యాబ్ ఇంచార్జ్: నరసింహ, రమేష్ మార్కెటింగ్ మేనేజర్లు: సంపత్, వి. తిమ్మప్ప, దామోదర్, విశ్వం మెడికల్ ఇంచార్జ్: బాలాజీ, అనిల్ నర్సింగ్ స్టాఫ్: మాధవి, అశోక్ రాఘవ మెడికల్ ఏజెన్సీస్: అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# నేడు బండి ఆత్మకూరులో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 12:**

అన్నదాత సుఖీభవ కార్యక్రమం మూడో విడత పంపిణీ కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శుక్రవారం బండి ఆత్మకూరుకు రానున్నారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ప్రకటించారు. ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని రైతులకు మెగా చెక్కులను పంపిణీ చేస్తారని ఈ పథకం ద్వారా మండల వ్యాప్తంగా 7734 రైతు కుటుంబాలకు నాలుగు కోట్ల 57 లక్షల రూపాయలు లబ్ది పొందుతారని ఏ ఓ తెలిపారు. అన్నదాత సుఖీభవ మూడో విడత పిఎం కిసాన్ 22వ విడత పంపిణీ కార్యక్రమం స్థానిక ఒకటవ గ్రామ సచివాలయం వద్ద శ్రీ లక్ష్మీ జనార్ధన దేవాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఏవో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్రెడ్డి పాల్గొని పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఒక్కొక్క రైతుకు రాష్ట్ర వాటగా 4000 రూపాయలు కేంద్రపాట 2000 తో కలిపి మొత్తం 6000 రూపాయలు ప్రతి రైతు కుటుంబం ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క రైతు కుటుంబానికి కేంద్ర సాయంతో కలిపి ఏడాదికి 20,000 రూపాయలు అనగా కేంద్రం ఇచ్చే 6000 సాయంతో కలిపి రాష్ట్రప్రభుత్వం మరో 14 వేలు ఇచ్చిందని పేర్కొన్నారు. మొదటి రెండో విడతల్లో ఐదు తీసివేయిలు చొప్పున మూడో విడత 4000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నది. మరో విశిష్ట సంఖ్య కలిగి ఆధార్ బ్యాంకు ఖాతాతో ఎన్పీసీఐ లింకు చేసుకున్న రైతులకు మాత్రమే లబ్ధి పొందుతారని కావున రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని తమ బ్యాంకు ఖాతాలను ఆధారంతో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని వెల్లడించారు ఈ పథకం పై సందేహాలను నివృత్తి కోసం155251 టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులో ఉన్నదని రైతులు అన్నదాత సుఖీభవకు సంబంధించి ఎటువంటి సమస్యలున్న స్థానిక రైతు సేవా కేంద్రంలో అర్జీద్ ద్వారా తెలపాలని రైతులకు ఏవో విజ్ఞప్తి చేశారు.

# 15న కర్నూలులో గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశం

**ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని మేధావులతో చర్చ వేదిక.**

**శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో బంజారాలకు సత్రం ఏర్పాటు పై భవిష్యత్ కార్యాచరణ.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



గిరిజనుల హక్కుల పరిరక్షణ, మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 15-03-2026 (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు కర్నూల్ నగరంలో తాంద్రపాడు వద్ద ఉన్న గిరిజన భవన్ నందు గిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య (జి పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. ఈ సమావేశాన్ని గిరిజనులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం గిరిజన భవన్ లో పోస్టర్లు ఆవిష్కరించి రాష్ట్ర అధ్యక్షుడు కె.రాజు నాయక్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలోని లక్షలాది గిరిజనులు ఇంకా కూడు, గూడు, నీడ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అనేకమంది గిరిజనులకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి మౌలిక గుర్తింపు పత్రాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా దూరమవుతున్నారని తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులు సక్రమంగా వినియోగం కావాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున బలమైన ప్రాతినిధ్యం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అందుకోసం గిరిజనులు ఐక్యంగా ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గిరిజన రాజకీయ రిజర్వేషన్‌ను కేవలం మన్యం ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చే ప్రయత్నాలను గిరిజన సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో బంజారాలకు ఇంతవరకు సత్రం లేకపోవడం చాలా బాధాకరమన్నారు బంజారాలకు ప్రభుత్వం సత్రం ఏర్పాటు చేయాలని అన్నారు బంజారా సత్రం కార్యచరణ పై ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులతో కలిసి కార్యచరణ కమిటీ ఏర్పాటు చేసేందుకు చర్చ వేదిక కార్యక్రమం ఉంటుందన్నారు. 2026లో రాష్ట్రంలో శాసనసభ స్థానాలు 175 నుండి 225కు పెరిగే అవకాశమున్న నేపథ్యంలో, మైదాన ప్రాంత గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు ఉద్యోగ రంగాలలో సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గిరిజన హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లాలోని అన్ని గిరిజన సంఘాల నాయకులు, మేధావులు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజు నాయక్ విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 157వ బోర్డు సమావేశం నిర్వహణ




**పల్లె వెలుగు విజయవాడ.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అధ్యక్షతన 157వ బోర్డు సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంస్థకు సంబంధించిన పలు కీలక అంశాలు, మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే డైరెక్టర్లు తమ సూచనలు, అభిప్రాయాలను చైర్మన్ కి తెలియజేశారు.

పల్లె వెలుగు

# ఈద్ కిట్లు పంపిణీ





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని స్థానిక నబి నగర్ లోని రాయల్ పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ చేశారు . నంద్యాల పట్టణం నడిగడ్డ లోని రాయల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధ్యక్షులు వి ఖాజా హుస్సేన్ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకుబ్ కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమాతుల్ ఉలుమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్ హాది హాజరత్ మరియు నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎండి హుస్సేన్ పాల్గొనడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ యాకూబ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా మెరుగుపడినటువంటి వారందరూ వారు సంపాదనలో 2.5%జకాత్ రూపంలో తీసి నిరుపేదలకు తోడ్పాటు అందించుట అల్లా యొక్క ఆదేశం మేరకు మేము కూడా రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తరపునుంచి దాదాపుగా 14 ఏళ్ల నుంచి రంజాన్ తోఫా అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . ఈరోజు మన రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 50 మంది తో మొదలుపెట్టి ఈరోజు దాదాపు 500 మంది పేదలకు నిరుపేదలకి మరియు అవసరార్థులకు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని రంజాన్ తోఫ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ రంజాన్ తోఫాలో దాదాపుగా 13 రకాల వస్తువులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి అయినటువంటి హజ్రత్ అబ్దుల్ హాది మాట్లాడుతూ డాక్టర్ యాకుబ్ మరియు ఇషాక్ వలి దాదాపుగా 16 సంవత్సరాల నుండి ఈ యొక్క రంజాన్ తోఫా పేద ప్రజలకు ఇచ్చి వారు కూడా అందరితో సమానంగా రంజాన్ పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఈ కిట్లని ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. నవ భారత్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎండి హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో నుంచి రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి పేద ప్రజలకు పంచినట్లయితే వారు కూడా సంతోషంగా ఈ యొక్క ఈ రంజాన్ పండుగ నిర్వహించుకుంటారని అన్నారు . ఈ విధంగా చేయడం ద్వారా అల్లా యొక్క కృపా వల్ల మనం ఇతరులకు ఉపయోగపడినట్టు అవుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహేరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి యూసుఫ్, షరీఫ్ మౌలానా, సాయి వాణి స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు రాయల్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 16వ వసంతంలోకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ: నంద్యాలలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం.. మడమ తిప్పని పంతం.. అడుగు తప్పని గమ్యం: 16వ ఏట వైఎస్సార్‌సీపీ ప్రస్థానం!, ప్రజా గుండెల్లో వైఎస్సార్‌సీపీ.. 15 ఏళ్ల నమ్మకం.. మరో పోరాటానికి సిద్ధం!, వైఎస్సార్ ఆశయాలకు వారసుడు.. 15 ఏళ్ల వైఎస్ జగన్ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం!, కష్టాల నుంచి కోట్లాది మంది ఆశల వరకు.. వైఎస్సార్‌సీపీ 15 ఏళ్ల విజయగాథ! ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన పార్టీ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేటితో 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతోంది. 2011 మార్చి 12న ఇడుపులపాయ సాక్షిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాటిన ఈ మొక్క, నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకుంటున్నాయి. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా.. ఓదార్పు యాత్ర ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన జగన్, 2011లో వైఎస్సార్‌సీపీని స్థాపించారు. 15 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జననేతగా ప్రజలకు చేరువయ్యారు. నాటి నుండి సాగిన జగన్ మోహన్ రెడ్డి పోరాటం అమోఘం, అనన్య సామాన్యం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర... పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు.

నంద్యాలలో...మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో...ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష ఆధ్వర్యంలో వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా ,ఎస్ ఈ సి మెంబర్ రామలింగారెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, స్టేట్ లీగల్ సెల్ అధికార ప్రతినిధి తిమ్మారెడ్డి,రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అమృత రాజ్, వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా సెక్రెటరీ లు దేవనగర్ బాషా, శివనాగిరెడ్డి, వైసీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టి వి రమణ, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు వైసిపి నాయకులు, కార్యకర్తలు,హాజరయ్యారు.అభిమానులు ముందుగా దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయం ఆవరణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ జెండాను వైసీపీ నేతలు ఆవిష్కరించారు. అలాగే నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్, వైఎస్సార్ సర్కిల్, సాయిబాబనగర్ లోని డా.వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, స్టేట్ సి ఈ సి మెంబర్ పిపి నాగిరెడ్డి,మాట్లాడుతూ... జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ ప్రస్థానం.. ప్రజల సంక్షేమం కోసం కులమతాలకు, వర్గాలకు, ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రజల సంక్షేమమే ఊపిరిగా నిరంతరంగా కృషి చేసి 15 ఏళ్ళు పూర్తి చేసుకొని నేడు 16వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సంధర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఓదార్పు యాత్ర నుండి వేసిన అడుగులు ప్రజల సంక్షేమం దిశగా పోరాటాలు చేస్తూ నేటికి 15 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. కష్టాల నుండి కోట్లాది మంది ఆశయాల సాధనకు కృషిచేస్తున్న పార్టీగా ప్రత్యే గుర్తింపు ఉందన్నారు. రాష్టంలో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని, ప్రధానంగా పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నవరత్నాలాంటి పథకాలను అమలు చేసిందన్నారు. రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక పార్టీగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని, పేర్కొన్నారు. జననేత జగన్ మోహన్ రెడ్డి రాజకీయ తెరపై తనదైన ప్రత్యేక తను చాటుకున్నారన్నారు. మడమ తిప్పని పంతం అడుగు తప్పని గమ్యం వైపు పోరాటాలు చేస్తున్న 15 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క వైసీపీ నేతలకు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సరికొత్త ఉత్సాహంతో పార్టీని మరింత భలోపతం చేయాలని, రానున్న ఎన్నికల్లో మరోసారి రాష్టంలో ప్రభంజనం సృష్టించాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే ఊపిరిగా పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. జననేత 15ఏళ్ల ప్రస్థానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యే తాతయ్యకు విన్నపం

**కార్పొరేషన్ డైరెక్టర్ల నియామక జీవో త్వరగా విడుదల చేయాలని చైర్‌పర్సన్ పార్వతమ్మ కోరిక.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ సంఘీయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలతో పాటు, కార్పొరేషన్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. జీవో విడుదలపై చర్చ: విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ల



నియామకానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల జారీలో జరుగుతున్న జాప్యాన్ని చైర్‌పర్సన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. డైరెక్టర్ల నియామక జీవోను త్వరితగతిన విడుదల అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తద్వారా కార్పొరేషన్ కార్యకలాపాలు వేగవంతం అవుతాయని ఆమె కోరారు. అలాగే, విశ్వబ్రాహ్మణ కులస్తులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సానుకూల స్పందన: చైర్‌పర్సన్ విన్నపంపై ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సానుకూలంగా స్పందించారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, జీవో విడుదల ప్రక్రియను వేగవంతం చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు క్రి శేషగిరిరావు, తునికిపాటి శివ, మరియు నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ సంఘీయులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణకు హెచ్ పివి వ్యాక్సిన్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 12 :**

గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకుగాను హెచ్ పి వి ( హ్యూమన్ పాపిలోమ వైరస్) వ్యాక్సిన్ ను ఇవ్వడం జరుగుతుందని బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సవిత, భావన రెడ్డిలు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రి పని దినములలో ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 14 సంవత్సరములు నిండిన బాలికలకు వ్యాక్సిన్ ఇస్తామని పేర్కొన్నారు. వ్యాక్సిన్ కొరకు బాలికలు ఆసుపత్రికి వచ్చినప్పుడు తల్లిదండ్రుల అంగీకార పత్రము తో పాటు ఆధార్ కార్డును కూడా తప్పనిసరిగా తీసుకొని రావాలని వారు విజ్ఞప్తి చేశారు. గురువారం 12 మంది బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం జరిగిందని వైద్యాధికారులు పేర్కొన్నారు.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం









**మహానంది. మార్చి 12 (పల్లె వెలుగు ):**

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,డాక్టర్ అరుణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహానంది మండలం బుక్కాపురం గ్రామం సచివాలయం వద్ద చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ కుమార్, స్త్రీ ప్రసూతి మరియు సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ అరుణకుమారి, ఎముకలు కీళ్ల వ్యాధిని నిపుణులు డాక్టర్ సుమన్ కుమార్ , గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమాభి, కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ పద్మ ప్రియాంక తదితరులు ఉచితంగా వైద్య సేవలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మంది కి పైగ వైద్య సేవ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరకట్నం పేరుతో వేధింపులు







### బాలింతను చితకబాదిన అత్తమామలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 12: బాలింత అన్న కనికరం కూడా వారిలో కలగలేదు. అదనపు కట్నం కోసం ఆ మహిళను అత్తమామలు కలిసి చితకబాదిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మూగ దెబ్బలతో గాయాల పాలైన మహిళ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఉంది. బాధితురాలు త్రివేణి తెలిపిన వివరాల మేరకు సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి తో త్రివేణి కి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. తన తల్లిదండ్రులు సుమారుగా 60 లక్షల రూపాయలు వరకట్నం కింద తన భర్తకు ఇచ్చారని పేర్కొంది. అయినప్పటికీ ఇంకా అదనంగా డబ్బు కావాలని తన భర్త గత కొద్ది కాలం నుండి వేధిస్తున్నాడని బాధితురాలు పేర్కొంది. తన తల్లిదండ్రులది విజయవాడ అని, తన కుటుంబ సభ్యులకు పేరున రెండు ఎకరాల పొలం ఉందని, అది కూడా వరకట్నం కింద తీసుకొని రావాలని గత కొద్ది రోజుల నుండి తన భర్త నుండి వేధింపులు ఎక్కువయ్యాయని తెలిపింది. వేధింపులు ఎక్కువ కావడంతో గతంలో తాము చేసిన ఫిర్యాదు మేరకు బెంగుళూరు మార్తల్లి లో కూడా తన భర్త పై కేసు నమోదు చేశారని త్రివేణి తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం సాయంత్రం తమ అత్తమామలు విచక్షణారహితంగా తనపై చేయి చేసుకున్నారని వైద్య సేవల నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం రాత్రి చేరినట్లు బాధితురాలు త్రివేణి పేర్కొంది. తను ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తన ఇంట్లో ఉన్న పాపను తీసుకొని వచ్చి ఆస్పత్రి దగ్గర వెళ్లారని, అస్వస్థకు గురైన చిన్న పాపకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారని మహిళ కన్నీటి పర్యంతం అయిపోయింది. గత కొద్దికాలం నుండి అత్తమామలు వరకట్నం పేరుతో తనను మానసికంగా వేధిస్తున్నారని మహిళ పేర్కొంది. నన్ను వెళ్ళగొట్టాలని చూస్తున్నారు. తన అత్తమామలు భర్త కలిసి నన్ను వెళ్ళగొట్టాలని చూస్తున్నారని బాధితురాలు త్రివేణి మరో ఆరోపణ చేసింది. గురువారం సాయంత్రం ఎలక్ట్రానిక్ మీడియాతో త్రివేణి మాట్లాడుతూ తన మామ చిన్న రామ సుబ్బారెడ్డి తనను రాడ్డుతో కొట్టరాని చోట కొట్టారని ఆరోపించింది. తన భర్త తనతో సరిగా కాపురం చేయడం లేదని, ఎప్పుడూ తన దగ్గర ఉండడం లేదని పేర్కొంది. తన అత్త మామ తమ ఇంటి పక్కనే ఉంటారని, తన భర్త కోసం తాను మంగళవారం అక్కడికి వెళితే తన అత్త లక్ష్మీదేవి జడ పట్టుకొని నన్ను లాగిందని పేర్కొంది. జడ లాగే ప్రయత్నంలో ఆమె కింద పడి కాలికి గాయమైందని, ఇది గమనించిన తన మామ రామ సుబ్బారెడ్డి ఇంట్లోకి వెళ్లి రాడు తీసుకొని వచ్చి తనను కొట్టడం జరిగిందని త్రివేణి ఆరోపించింది. తన భర్త సమక్షంలోనే తన అత్తమామలు తనను కొట్టారని పేర్కొంటూ ఉంది. తాను వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందిస్తే ఆసుపత్రికి వెళ్లేందుకు తనతో ఎవరూ రాలేదని పేర్కొంటూ ఉంది. నేను ఒక్కదాన్నే అంబులెన్సులో వెళ్లి నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేరడం జరిగిందని అన్నారు. తర్వాత తన పాపను ఇతరుల చేత ఇచ్చి ఆసుపత్రికి పంపడం జరిగిందని పేర్కొంది. తర్వాత పోలీసులు వచ్చి ఈ విషయంపై కేసు పెడతావా పెట్టవా అని తనను అడిగారని ఆరోపిస్తూ ఉంది తనకు ఎలాంటి దెబ్బలు తగలేదని డాక్టర్ ను చెప్పమని పోలీసులు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించింది. తనవాళ్లు అందర్నీ డబ్బుతో కొనేశారని ఎలాగోలా తనను ఇంటి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించింది. ఇలాంటి చేష్టలు చేయబట్టే మొదటి భార్య, వెళ్లిపోయిందని, ఆమె జీవితం అన్యాయం చేసి, తిరిగి తన జీవితాన్ని కూడా అన్యాయం చేయాలని చూస్తున్నారని త్రివేణి ఆరోపిస్తూ ఉంది. అయితే ఈ విషయంపై పోలీసులు ఆమెను ప్రశ్నిస్తే ఆలోచించుకొని కేసు పెడతానని చెప్పడం గమనార్హం.

## ఈనెల 16 నుండి ఒంటిపూట బడులు

దొర్నిపాడు మార్చి 12 పల్లె వెలుగు న్యూస్



ఈనెల16 వతేదీసోమవారం నుండి ఒంటి పూట బడులు ప్రారంభమవుతున్నట్లు మండల విద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు, పది పరీక్షల కారణంగా దొర్నిపాడుజడ్పీ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు, అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు బడిలో తరగతులు ఉంటాయన్నారు, ఏప్రిల్ ఒకటి వరకు పది పరీక్షలు ఉంటాయి అన్నారు, ఏప్రిల్ 23 నుండి అన్ని పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

## చత్రపతి శివాజీ పేరుతో చలివేంద్రం ఏర్పాటు



హోళగుంద పల్లె వెలుగు మార్చి 12

వేసవిలో దాహం తీర్చేందుకు చత్రపతి శివాజీ మహారాజ్ పేరుతో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని ఎల్లార్తి గ్రామస్తులు అన్నారు. గురువారం ఎల్లార్తి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సేవా సమితి సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా గ్రామ పెద్దలు, గ్రామ యువత కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సేవా సమితి సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జమిఅత్ ఉలమాయే హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ ఖుబ్రా మస్జిద్‌లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జమిఅత్ ఉలమాయే హింద్ నంద్యాల జిల్లా మరియు ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపవాస విరమణ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంజాన్ మాసం శాంతి, సహనం, సహకారం మరియు మానవతా విలువలను పెంపొందించే పవిత్ర కాలమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథులుగా నంద్యాల పట్టణం 2 టౌన్ సీఐ అస్రర్ బాషా, తాలూకా సీఐ ఐశ్వరయ్య, ఎస్ఐ గంగయ్య యాదవ్ మరియు ఎస్ఐ నజీర్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక ఐక్యత, మత సౌహార్ధం మరింత బలపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమిఅత్ ఉలమాయే హింద్, ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాషా, ఇమాములు, ముస్లిం పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

## ఈబిజీ గోవింద్ గౌడ్ ఇఫ్తార్ విందు

విందులో పాల్గొన్న ఈబిజీ బ్రదర్స్



హోళగుంద పల్లె వెలుగు మార్చి 12



స్థానిక హోళగుందలోని రాజనగర్ కాలనీ లో నూరానీ జామియా మసీదు లో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద్ గౌడ్, యువ నాయకులు రాజేంద్ర గౌడ్, భువనేశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు బుధవారం ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన విందులో ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం గోవింద్ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే ఈ విందు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న సేవా సంప్రదాయంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ విందు ఏర్పాటు చేయడం హర్షనీయమని ముస్లిం పెద్దలన్నారు. ఈ విందులో టిడిపి పీరన్న,చినిగి, హుస్సేన్, పీరా, సులేమాన్ పీర్‌సాబ్, ఉసేని, స్థానిక ధుదేకల్ పెద్దలు, మత గురువులు, టిడిపి నాయకులు మరియు భారీ సంఖ్యలో సోదరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో జరుగుతున్న ఏఐటియుసి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఈనెల 16,17, 18 తేదీల్లో ఏఐటియుసి అనుబంద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం ప్రతాప్ అధ్యక్షులు జరిగింది.ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు మురళీధర్,నంద్యాల పట్టణఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు భూమన శ్రీనివాసులు డి.శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రంజిత్,శివరాముడు,మస్తాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మున్సిపల్ వర్కర్స్ కు వేతనాలు పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలని ఎన్నో మార్లు ఆందోళన చేసిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆగ్రహించారు.అందుకనే ఈనెల 16 నుండి 18 వరకు రాజమండ్రిలో జరుగు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలో మున్సిపల్ వర్కర్స్ ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం చర్చించి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏఐటీయూసీ కార్మిక రాష్ట్ర నాయకత్వంతో చర్చించి గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు సమస్యలన్నీ పరిష్కారం చేయాలని కోరారు సామరస్యంగా పరిష్కారం చేయకపోతే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## 17న నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 17వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, పన్నుల వసూళ్లు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. నగరాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నారు.కావున మున్సిపల్ కౌన్సిల్ సభ్యులందరూ సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ బి. శేషన్న కోరారు.

## టి లింగందిన్నె గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రుద్రవరం. పల్లె వెలుగు :**



రుద్రవరం మండలంలోని లింగందిన్నె గ్రామంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని అది ప్రజల అకాంక్ష నుంచి పుట్టిన ఒక మహా శక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మోహన్ రెడ్డి, వీరశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి ,హరి నారాయణ ,నాగరాజు వెంకటసుబ్బయ్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హోళగుంద పల్లె వెలుగు మార్చి 12**



హొళగుంద మండల కేంద్రం లో వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వైసిపి నాయకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి మాట్లాడుతూ ప్రజల కష్టాల నుండే వైసీపీ పార్టీ పుట్టిందన్నారు. ప్రతిపక్షంలో ఉండడం తమ పార్టీకి కొత్త కాదని పార్టీ ఏర్పడిన 16 ఏళ్లలో 11 ఏళ్లు ప్రతిపక్షంలోనే ఉన్నామన్నారు. తప్పకుండా వచ్చే మూడేళ్లలో తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క సంక్షేమ పథకాలు కూడా సరిగా అందలేదని అన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ,ఎంపీపీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్స్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖ క్యాన్సర్ ముందస్తు నిర్మూలనే లక్ష్యం -డాక్టర్ అమర్నాథరెడ్డి


**రుద్రవరం. పల్లె వెలుగు :**



గర్భాశయ ముఖ క్యాన్సర్ ముందస్తు నిర్మూలనే లక్ష్యంగా హెచ్ ,పి, వి టీకాను వేయడం జరుగుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఆలమూరు ఆరోగ్య కేంద్రం లో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల పైబడిన 230 మంది బాలికలను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో 10 మంది బాలికలకు హెచ్ పి వి టీకాను వేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి మరుసటి రోజున వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, వైద్య సిబ్బంది ఆశలు పలువురు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు -మానవాళికి ముప్పు

**మహానంది, పల్లె వెలుగు**



అడవికి నిప్పు.. మానవాళికి ముప్పు అని అటవీ శాఖ అధికారులు నినాదాలు చేస్తూ ప్రచారాలు సాగిస్తున్నారు తప్ప అడవులను రక్షించడంలో విఫలం అవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. గురువారం రాత్రిమహానంది క్షేత్రం వెనుక భాగంలో భారీగా మంటలు ఎగిసి పడుతున్నాయి. ఎండాకాలం ప్రారంభం కావడంతో మంటలు భారీగా ఎగిసిపడుతున్నాయని,వన్యప్రాణులకు ప్రాణాపాయం పొంచి ఉండటంతోరక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.అటవీ శాఖ చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.వేసవికాలం నేపథ్యంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నేడు గడివేముల లో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

అన్నదాత సుఖీభవ కార్యక్రమం మూడో విడత పంపిణీ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరతారెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు అన్నదాత సుఖీభవ చెక్కులను పంపిణీ చేస్తారు.అన్నదాత సుఖీభవ మూడో విడత పిఎం కిసాన్ 22వ విడత పంపిణీ కార్యక్రమం గడివేముల లోని స్థానిక (ఏఆర్ ) నూతన ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ఒక్కొక్క రైతుకు రాష్ట్ర వాటగా 4000 రూపాయలు కేంద్రపాట 2000 తో కలిపి మొత్తం 6000 రూపాయలు ప్రతి రైతు కుటుంబం ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క రైతు కుటుంబానికి కేంద్ర సాయంతో కలిపి ఏడాదికి 20,000 రూపాయలు అనగా కేంద్రం ఇచ్చే 6000 సాయంతో కలిపి రాష్ట్రప్రభుత్వం మరో 14 వేలు ఇచ్చిందని పేర్కొన్నారు. మొదటి రెండో విడతల్లో ఐదు తీసివేయిలు చొప్పున మూడో విడత 4000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నది. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని తమ బ్యాంకు ఖాతాలను ఆధారంతో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని వెల్లడించారు,ఈ పథకం పై సందేహాలను నివృత్తి కోసం155251 టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులో ఉన్నదని రైతులు అన్నదాత సుఖీభవకు సంబంధించి ఎటువంటి సమస్యలున్న స్థానిక రైతు సేవా కేంద్రంల ద్వారా రైతులకు



తెలపాలని గడివేముల మండల పరిషత్ కార్యాలయ అభివృద్ధి అధికారి, మరియు మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

# ఉచిత టీకా కార్యక్రమం ప్రారంభం ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా: బద్వేల్ చైర్మన్ సుప్రజ

**పోరుమామిళ్ల, మార్చ్ 12 (పల్లె వెలుగు)**

బాలికల ఆరోగ్య రక్షణకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఉచిత హెచ్ పి వి టీకా కార్యక్రమం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఆడబిడ్డలను సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు బద్వేల్ ఏఎంసి చైర్మన్ సుప్రజ తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే ఆడబిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆమె పేర్కొన్నారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనిక నాయకత్వంలో ఆరోగ్య భారత్ లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ టీకా కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పు తగ్గి, అనేక మంది ప్రాణాలు కాపాడబడతాయని తెలిపారు. ఇంట్లో 1415 సంవత్సరాల బాలికలు ఉన్న తల్లిదండ్రులు సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత హెచ్ పి వి టీకా ఇప్పించాలని ఆమె ప్రజలను కోరారు. సర్వికల్ క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్లు



చిత్తా రవిప్రకాశ్ రెడ్డి, యనమల సుధాకర్, డాక్టర్ సాధు వెంకటేష్, లకిడి జయరాం, శివతో పాటు వైద్య సిబ్బంది, మహిళా డాక్టర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు 138-పాణ్యం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి నూరుల్ కమర్ పిలుపునిచ్చారు. గురువారం కల్లూరు మండలంలోని సాయికృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.(మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్: గత మూడు రోజులుగా (మార్చి 10 నుండి 12 వరకు) కల్లూరు మండలంలోని రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాల, కేవీ సుబ్బారెడ్డి మహిళా కళాశాల మరియు సాయికృష్ణ డిగ్రీ కళాశాలల్లో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.





ఆన్లైన్లో సులభంగా నమోదు: ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఓటును జజూ~ాఅస్త్రత్ఖు వెబ్సైట్ లేదా ఓటరు పోర్టల్ ద్వారా ఏ విధంగా నమోదు చేసుకోవాలో ప్రత్యక్షంగా వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా



నమోదు కావాలని ఆయన కోరారు. పాల్గొన్న అధికారులు: ఈ కార్యక్రమంలో: కల్లూరు తహసీల్దార్: శ్రీ కే.ఆంజనేయులు. ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్: శ్రీమతి జి.అనురాధ సాయికృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్: జానీ భాష. రెవెన్యూ సిబ్బంది: రామకృష్ణ, ఇస్మాయిల్, మరియు బీఎల్ఓలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక 'ఇఫ్తార్' విందు: ట్రాఫిక్ సీఐ మన్సూర్ రుద్దీన్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూర్ రుద్దీన్ గురువారం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రముఖులు, స్థానిక పెద్దలు హాజరైన ఈ కార్యక్రమం మతసామరస్యానికి వేదికగా నిలిచింది. ఘనంగా సన్మానం: ఈ సందర్భంగా సీఐ మన్సూర్ రుద్దీన్ సేవా దృక్పథాన్ని కొనియాడుతూ, 'పల్లవి వెలుగు' కర్నూలు బ్యూరో నాగేంద్రుడు మరియు స్టాఫర్ మల్లికార్జున , మధు ఆయనను శాలువాతో కప్పి ఘనంగా సత్కరించారు. పోలీస్ విధుల్లో ఉంటూనే ఇటు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ముఖ్య అతిథులు: ఈ ఇఫ్తార్ విందులో పలువురు జిల్లా అధికారులు, సామాజిక రంగాల ప్రముఖులతో పాటు మధు మరియు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు. ఉపవాస దీక్షాపరులకు సీఐ స్వయంగా ఫలహారాలను వడ్డించి, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పండుగలు అందరి మధ్య ప్రేమానురాగాలను పెంచుతాయని, ఇఫ్తార్ విందు ద్వారా అందరితో కలిసి సమయాన్ని గడపడం సంతోషంగా ఉందని తెలిపారు.

# 16వ వసంతంలోకి అడుగుపెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ





**బేతంచెర్ల పల్లె వెలుగు (మార్చి 12 ):--**

బేతంచెర్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైసిపి అధినేత మాజీ సీఎం సంక్షేమ సామ్రాట్ అభివృద్ధి ప్రదాత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భవ దినోత్సవం శుభ సందర్భంగా.రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు.బేతంచెర్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైసీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు అనంతరం శేషారెడ్డి హై స్కూల్ దగ్గర వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే ఆర్ఎస్ రంగాపురం,సిమెంట్ నగర్ గ్రామాల్లో కూడా వైసీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన,నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ జు చలం రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్ర రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల షేక్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, మాజీ వార్డ్ మెంబర్లు, వైసిపి వివిధ అనుబంధ విభాగం పార్టీ విభాగం అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ తాజా వివిధ చైర్మన్లు వైయస్సార్ కుటుంబ సభ్యులు ఆర్ఎస్ రంగాపురం,సిమెంట్ నగర్ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే విజయం తథ్యం



**హోళగుంద పల్లె వెలుగు మార్చి 12**

విద్యార్థులు కష్టపడే తత్వం అలవర్చుకుంటే విజయం సాధిస్తారని కర్ణాటక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు గాదిలింగప్ప అన్నారు. హోళగుంద జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రేరణాత్మక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చదువు ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను సాధించవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. అనంతరం గత ఏడాది ఎస్ఎస్సి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మొమెంటోలు మరియు పుస్తకాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కబీర్ సీనియర్ ఉపాధ్యాయులు శాంతవీరమూర్తి, ఉపాధ్యాయులు దొడ్డబసప్ప, మంజుల, చాముండి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా తెట్టులో ఈద్గా నూతన ప్రారంభోత్సవం



**ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్.**

**పల్లె వెలుగు ప్రకాశం జిల్లా.**





ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలంలోని తెట్టు గ్రామంలో కందుకూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఈటూరి నాగేశ్వరావు గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ చేతుల మీదుగా ఈద్గా నూతన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పవిత్ర రంజాన్ ఇఫ్తార్ కార్యక్రమంలో మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక దువా చేశారు. రాష్ట్ర ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం మరియు అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక మైనారిటీ నాయకులు, మత పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం




**గూడూరు పల్లెవెలుగు మార్చి 12**

వైయస్సార్ సిపి 15 వసంతాలు పూర్తిచేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గూడూరు పట్టణంలో వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ మరియు వైసిపి పంచాయతీరాజ్ విభాగ జిల్లా అధ్యక్షుడు పి ఎన్ అస్లాం ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వైయస్సార్ అమర్ హై వైయస్ జగన్ జిందాబాద్ అను నినాదాలు చేస్తూ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా జెండాను ఆవిష్కరించారు ఈ వైకాపా నాయకులు నరసింహారెడ్డి రామాంజనేయులు పత్తిరంగడు రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న కౌన్సిలర్ లు డ్రైవర్ మద్దిలేటి నందకిషోర్ కో ఆప్షన్ సభ్యులు మదర్ పట్టణ వైస్ కన్వీనర్ హబీబ్ కొండిగేరి గిడ్డయ్య సింగన్న గిరి చిన్న గిడ్డయ్య రవి ప్రతాప్ ప్రభాకర్ సుధాకర్ దండు శీను పాముల రంగన్న మాధవరావు రంగస్వామి అంజి రాజు సింగనిగిరి శీల తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు:ఎస్ఐ

**మహానంది, పల్లె వెలుగు**





నిబంధనలకు విరుద్ధంగా, మద్యం సేవించి వాహనాలు నడిపిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి వాహనదారులను హెచ్చరించారు. గురువారం రాత్రి మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని నంద్యాల –గిద్దలూరు జాతీయ రహదారి మెట్ట యందు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పదిమందికి జరిమానాలు విధించారు. ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు వాహనదారులు ట్రాఫిక్ నియ మాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానాతో పాటు కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల తలకు బలమైన గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోతూ..తమ పై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నియమ, నిబంధనలపై వాహనదారులతో పాటు పాదచారులకు పూర్తి అవగాహన ఉన్నప్పుడే.. ప్రమాదాలను నివారించడం సాధ్యం అవు తుందని పేర్కొన్నారు.ట్రాఫిక్ నియమాలు ఖచ్చితం గా పాటించినట్లయితే చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది మల్లికార్జున, జనార్ధన్, పీరయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అపస్మారక స్థితిలో పడి చికిత్స పొందుతూ యువకుడు మృతి

**కొలిమిగుండ్ల, విలేకరి (పల్లె వెలుగు న్యూస్)రిపోర్టర్ మహేష్:-**



కొలిమిగుండ్ల మండల పరిధిలో జరిగిన ఒక దుర్ఘటనలో అల్ట్రా టెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో స్టోర్ మేనేజర్‌గా పనిచేస్తున్న యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గొడురు మహంతేష్ (37), తండ్రి జగదీష్ స్వామి, అల్ట్రా టెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో స్టోర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 8వ తేదీన మహంతేష్ తన స్నేహితుడు ప్రతాప రెడ్డితో కలిసి కొలిమిగుండ్లకు వచ్చి ఒక హోటల్‌లో భోజనం చేసి తిరిగి వెళ్తుండగా, కనకాద్రిపల్లె మరియు అంకిరెడ్డిపల్లె గ్రామాల మధ్యలో మల విసర్జన కోసం వెళ్లారు. ఈ సమయంలో ప్రమాదవశాత్తూ క్రింద పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. వెంటనే సహచరులు అతన్ని అల్ట్రా టెక్ ఫ్యాక్టరీలోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మహంతేష్ ఈరోజు (మార్చి 12) మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతుని భార్య జంగం శ్రీలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మద్దినేని రమేష్ బాబు తెలిపారు.

# భూ కబ్జాలపై మళ్లీ ముదిరిన చర్చ

**ఆదోనిలో భూ కబ్జాలపై సవాలు విసిరిన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి.**





**ఆదోని (పల్లె వెలుగు):**ఆదోని పట్టణంలో భూ కబ్జాల అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. రాజకీయ నాయకులు పరస్పరం సవాళ్లు విసురుతూ ఆరోపణలు చేసుకోవడంతో ప్రజల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది. ముఖ్యంగా సర్వే నెంబర్ 630లో సుమారు 3.34 ఎకరాల భూమి కబ్జా వివాదం నేపథ్యంలో కూటమి, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం వేడెక్కింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు ఈ వ్యవహారం స్థానిక రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. భూ కబ్జాలపై నిజానిజాలు వెలుగులోకి రావాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో జరిగిన ఆక్రమణలపై కూడా పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి.రాజకీయ ఆరోపణలు ప్రతియారోపణలు పక్కనపెట్టి భూ కబ్జాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజా ఆస్తులను రక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రస్తుతం భూ కబ్జాల వ్యవహారం ఆదోని రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారి ప్రజల మధ్య విస్తృతంగా చర్చ కొనసాగుతోంది.

పల్లె వెలుగు

## ఉపాధిహామీ పనుల నిర్లక్ష్యంపై పీడీ ఆగ్రహం




**మహానంది, పల్లె వెలుగు**

ఉపాధిహామీ పనులపై సంబంధిత సిబ్బంది వ్యవహరించిన నిర్లక్ష్యంపై డీఆర్డీఏ పీడీ సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని మండల పొదుపు భవనం ఆవరణంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఉపాధిహామీ ఏపీవో మల్లికార్జున ఆధ్వర్యంలో మండలస్థాయి జాతీయ ఉపాదిహామీ పథకంలో భాగంగా 2024-25 సంవత్సరానికిగాను సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బీపురం, బొల్లవరం, బుక్కాపురం, తమడపల్లె గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ఆశించినమేర ఉపాధి శ్రామికులకు పనులు కల్పించలేదన్న అంశాలపై చర్చించారు. మహానంది మండలంలోని 13 గ్రామపంచాయితీల్లో రూ.7.20 కోట్లమేర నిధులతో ఉపాధిహామి పథకం ద్వారా పనులు చేయించామన్నారు. ఇందులో మొత్తం 2,05,170 పనిదినాలకుగాను 1,54,389 పనిదినాలు మాత్రమే పనులు చేశారని వివరించారు. ఇందులో పలురకాలుగా గుర్తించిన మొత్తంలో రూ. 6,672 లు అక్రమంగా పక్కకు వెళ్లిపోయిందని, దీన్ని రికవరీకిఆదేశించామని తెలిపారు. పనుల మధ్య వ్యత్యాసాలు, తేడాలను గుర్తించి పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై సమీక్ష జరుపాలన్నారు. పనిదినాలు పెంచాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరావు, ఏపీవో పరమేశ్వరుడు, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పీ చంద్రశేఖర్, ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ఆవేదన.. అండగా నిలిచిన ఎమ్మెల్యే పార్థసారథి





**ఆదోని (పల్లె వెలుగు):**

కష్టపడితేనే కడుపు నిండని ప్రస్తుత పరిస్థితుల్లో, పోలీసుల భారీ జరిమానాలు తమ బతుకులను ఛిన్నాభిన్నం చేస్తున్నాయని ఆదోని మండలం గణేకల్లు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుప్పయ్యగారి తిమ్మప్ప సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. కన్నీటి పర్యంతమవుతూ ఆయన విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారడంతో, స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి తక్షణమే స్పందించారు.జరిమానాల మోత పేదల బతుకు ఆగమ్యగోచరం తిమ్మప్ప తన గోడును వెళ్లబోస్తూ.. రోజంతా కష్టపడితే కేవలం రూ. 400 నుండి 500 మాత్రమే లభిస్తోందని, అందులో సింహభాగం పోలీసుల జరిమానాలకే సరిపోతోందని వాపోయారు. తన తల్లి కూలీ పనికి వెళ్లి సంపాదించే రూ. 200 తో కలిసి అతికష్టం మీద ఇల్లు గడుస్తోందని, ఇలాంటి స్థితిలో భారీ పెనాల్టీలు వేస్తే పేదలు ఎలా బతకాలని ఆయన అధికారులను ప్రశ్నించారు. అధికారులకు మానవతా దృక్పథం ఉండాలని కోరుతూ ఆయన చేసిన వీడియో ప్రజల మనసులను కలిచివేసింది. నేరుగా వెళ్లి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పార్థసారథి, తిమ్మప్పను వారి ఇంటికి వెళ్లి ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ పక్కన కూర్చుని, ఆయన భుజం తట్టి ధైర్యం చెప్పారు. భరోసా: "ప్రభుత్వ యంత్రాంగం పేదలను ఇబ్బంది పెట్టకూడదని, నిబంధనల పేరుతో సామాన్యుల పొట్ట కొట్టడం సరికాదని" ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. తిమ్మప్ప లాంటి కష్టజీవులకు అన్యాయం జరగకుండా చూస్తామని, ఈ విషయాన్ని సీఎం,డీసీఎం,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి జరిమానాల వేధింపులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఆపదలో ఉన్న సామాన్యుడి పిలుపునకు స్పందించి, నేరుగా వచ్చి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యేపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థాపించి 90 సంవత్సరాలు ఆయిన సందర్భంగా బ్రహ్మకుమారిస్ సంస్థ అన్నదాన కార్యక్రమం

**ఓం శాంతి బ్రహ్మకుమారిస్ సంస్థ**



**బేతంచెర్ల మార్చి 12 (పల్లె వెలుగు)**

బేతంచర్ల పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఈ రోజు శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం (గౌర్నమెంట్ హాస్పిటల్) నందు ఓం శాంతి బ్రహ్మో కుమారీస్ సంస్థ 90 సంవత్సరాలు అయిన సందర్భంగా బ్రహ్మో కుమారీస్ సంస్థ కు అనుబంధ సంస్థ అయిన రాజ యోగ ఎడ్యుకేషన్ & రీసెర్చ్ ఫౌండేషన్ లో వైద్య విభాగం,సమాజ సేవ విభాగంల సహకారంతో గర్భిణీలకు,చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు వచ్చిన వారికి అన్నప్రసాద వితరణ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ ఎ.సాగరిక,ఓం శాంతి బ్రహ్మకుమారిస్ సంస్థ సభ్యులు,అధ్యక్షులు సూరా మధు సుధాకర్ రెడ్డి, వలిబాష, వన్నూరు సాహెబ్,శ్రీకాంత్, కేశల్ నాయుడు,రామకృష్ణ, పాల్గొన్నారు.

## సవాల్ మీదే.. సాక్ష్యం నాదే

**సాయిప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే పార్థసారథి బహిరంగ సవాల్.**

**కబ్జాలు చేసింది మీ అనుచరులే. సర్వే నెంబర్ 630లో**

**3.34 ఎకరాలు కబ్జా వాస్తవం కాదా.**

**చర్చకు నేను సిద్ధం. సుందరమైన ఆదోని నీ అభివృద్ధి చేసి**

**చూపిస్తా. ఎమ్మెల్యే పార్థసారథి సవాల్.**





**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని గడ్డపై రాజకీయ పోరు మరోసారి ముదిరింది. భూ ఆక్రమణల విషయంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన ప్రస్తుత ఎమ్మెల్యే పార్థసారథి, క్షేత్రస్థాయిలో ఆధారాలతో సహా విరుచుకుపడ్డారు. గురువారం మండలంలోని సర్వే నంబర్ 630 లో 3.34 ఎకరాలలో దారి పరం పోగులో 2026 మార్చి 5వ తేదీన "భూ బకాసురులు" పత్రికల్లో ప్రచురితమైంది. స్పందించిన ఎమ్మెల్యే పార్థసారథి సర్వేనెంబర్ 630 భూమి క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. సుందరమైన ఆదోని నీ తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇకనుండి 2019 నుండి 2024 వరకు ఆదోని నియోజకవర్గంలో వైసీపీ నాయకుల కబ్జాలను బట్టబయలు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సర్వే నంబర్ 630 వివాదం సర్వే నంబర్ 630లో సుమారు 3.34 ఎకరాల భూమిని వైసీపీ అనుచరులు కబ్జా చేశారని, దీనికి సంబంధించిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.దోషులుగా నిలబెడతాం..ప్రజల ఆస్తులను దోచుకుంటే చూస్తూ ఊరుకోనని, ఆక్రమణదారులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. "పిల్లలతో ఆడుకోండి.. రాజకీయాలు మాకు వదిలేయండి:"మాజీ ఎమ్మెల్యేకు చురకలు అంటిస్తూ "వయసు పైబడింది, హరే రామఎహరే కృష్ణ అంటూ ఇంట్లో పిల్లలతో గడుపుతూ విశ్రాంతి తీసుకోవడం మంచిది" అని ఎమ్మెల్యే పార్థసారథి సలహా ఇచ్చారు. ఆదోని అభివృద్ధి కోసం తాను నిరంతరం తిరుగుతూనే ఉంటానని, సుందరమైన ఆదోనిని నిర్మించడమే తన లక్ష్యమని పార్థసారథి ధీమా వ్యక్తం చేశారు. అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన కేవలం మాటలకే పరిమితం కాకుండా, రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే వివాదాస్పద భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషఫణి వీఆర్వోలు రాజశేఖర్ గౌడ్, ఈరన్న, సర్వేయర్ హరికృష్ణ, ఆర్ఐ లక్ష్మన్న.బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బుగ్గానపల్లి గ్రామంలో ఘనంగా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**వార్డు కౌన్సిలర్ కొమ్ము మధు కుమార్**

**బేతంచెర్ల మార్చి 12 ( పల్లె వెలుగు )**



బేతంచెర్ల మండల కేంద్రమైన బుగ్గానిపల్లె గ్రామంలో, వార్డు కౌన్సిలర్ కొమ్ము మధుకుమార్ ఆధ్వర్యంలో 16 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుగ్గానిపల్లె గ్రామంలో, రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూల మాల వేసి, మరియు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు అయిన పిట్టల మధు కుమార్, బట్టు రవి, అంబాపురం మద్దయ్య, వలి, తప్పేట జయన్న, విజయ్, రాజకుమార్, మౌలాలి, కల్లూరు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సుధాకర్, సుబ్బరాయుడు, రాజు, నాగ మద్దయ్య, ఎల్లస్వామి, కంబయ్య, హరీష్, కొమ్ము రాజు, మరియు వీరాభిమానులు పాల్గొని, జోహార్, జై జై జగన్, జై జై బుగ్గన అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## పశువులకు సీజనల్ వ్యాధుల నివారణకు వ్యాక్సినేషన్ కార్యక్రమం

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 12**



ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో పశువులకు సోకే సీజనల్ వ్యాధులను నివారించేందుకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచి ముసిని పెల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలోని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. పశువుల ఆరోగ్యం కాపాడటం మరియు రైతులకు నష్టం కలగకుండా చూడటం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెటర్నరీ హెల్త్ అసిస్టెంట్ జోహార్ పశువులకు వ్యాక్సిన్లు అందిస్తూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ కాలంలో పశువులకు సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సినేషన్ చేయించడం చాలా అవసరమని ఆయన వివరించారు. పశువులకు సమయానికి టీకాలు వేయించడం వల్ల వివిధ రకాల అంటువ్యాధులు మరియు ఇతర అనారోగ్య సమస్యల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. గ్రామ సర్పంచి ముసిని పెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ పశువులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే రైతులకు ఆదాయం కొనసాగుతుందని, అందువల్ల ప్రభుత్వం మరియు పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తున్న ఇలాంటి వ్యాక్సినేషన్ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండటమే కాకుండా పాల ఉత్పత్తి మరియు పశు సంవర్ధక రంగం అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. పశువుల ఆరోగ్యం కాపాడటం ద్వారా రైతులకు కలిగే ఆర్థిక నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ పశుసంవర్ధక శాఖ చేపడుతున్న ఇలాంటి ఆరోగ్య పరిరక్షణ చర్యలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా పశువుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.

# రైతులకు శుభవార్త 13న ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు



**న్యూఢిల్లీ, మార్చి 12: తెలంగాణ స్టేట్**

దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద మరో విడత నిధులు విడుదల కానున్నాయి. రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం కింద మార్చి 13న 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఉపశమనం లభించనుంది. ఈ విడతలో సుమారు 9.32 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.2 వేల చొప్పున నేరుగా జమ కానున్నాయి. రైతులకు వ్యవసాయ పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు మరియు ఇతర సాగు అవసరాలకు ఆర్థిక సహాయం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. నిధులు విడుదలైన వెంటనే రైతుల ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానం ద్వారా జమ అవుతాయి. ఈ విడత నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.19 వేల కోట్లను కేటాయించింది. దీంతో రైతులు వ్యవసాయ పనులకు అవసరమైన ఖర్చులనునిర్వహించుకునేందుకు కొంతవరకు ఉపశమనం పొందనున్నారు. ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి మూడు విడతలుగా రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ కావడం వల్ల పారదర్శకత పెరిగి రైతులకు త్వరితగతిన ఆర్థిక సహాయం అందుతోంది.మార్చి 13న నిధులు విడుదల కానుండటంతో దేశవ్యాప్తంగా రైతులు తమ ఖాతాల్లో డబ్బులు జమ కావాలని ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. ఈ పథకం రైతుల వ్యవసాయ కార్యకలాపాలకు తోడ్పడటంతో పాటు వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు తెలిపారు.

# జాతీయస్థాయి నుండి గ్రామస్థాయి వరకు అన్ని విభాగాలలో మహిళలు భాగస్వాములు కావాలి





**గ్రామ, పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి సర్పంచులు, కౌన్సిలర్లు పనిచేయాలి.**

**గ్రామ సభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి.**

**ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.**

**దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చడానికి కృషి చేయాలి.**

**99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**అంకితభావంతో పనిచేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**మహబూబాబాద్, మార్చి 12**

గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య, ఆరోగ్య, విద్యా, సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్, రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన, క్రీడా శాఖలపై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యంపై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు. జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలన్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటితో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని, ఆ నిధులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిద్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా, ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులను దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామ పంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు. మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. శిక్షణ శిబిరానికి గైర్హాజరైన వారికి వారి యొక్క వివరాలు తెలుసుకొని మళ్ళీ తరగతులు నిర్వహించాలని, కలెక్టర్ కు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచుల పాత్ర కీలకం, ప్రభుత్వ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చొరవ చూపాలి. శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు.దజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ





ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయడం కోసం పక్కా ప్రణాళికతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎం.ఎల్.సి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన గ్రామపంచాయతీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ వైస్ చైర్మన్లను ఉద్దేశించి ప్రసంగించి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై సూచనలు, సలహాలు అందించారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన వారికి శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు సవివరంగా అభివృద్ధిపై తీసుకోవలసిన పనుల గురించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మెన్ సూర్నపు సోమయ్య, జెడ్పిసిఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**శ్రీ సరస్వతి దేవి విగ్రహదాతకు పలువురు అభినందనలు.**





**ములుగు జిల్లా బ్యూరో మార్చి 12**

ములుగు జిల్లా మండల కేంద్రమైన వెంకటాపురం లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత పాఠశాల వార్డెన్, పి.డి వీ టీవీ రమణారావు విగ్రహ దాతగా, తన పేరు చిరకాలం ఉండే విధంగా ఘనంగా విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 200 కిలోల బరువు ఉండే సరస్వతి దేవి విగ్రహాన్ని, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది విగ్రహాన్ని వేద పండితుల మంత్రోత్సర్ల మధ్య ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీడీఏ ఎటురు నాగారం డిప్యూటీ డైరెక్టర్ జీ.డి జనార్దన్ రావు ను ఆహ్వానించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సత్యనారాయణ, లక్ష్మీ నగరం గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్. ఎం, రవీందర్, వార్డన్ కుమారస్వామి,, చిరుతపల్లి ఆశ్రమం పాఠశాల హెచ్ఎం వార్డెన్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన గిరిజన బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాల సరస్వతి నిలయంలో, ఘనంగా శ్రీ సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల, విగ్రహ దాత డిప్యూటీ వార్డెన్ వీ టీవీ రమణారావును, పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# పంట మార్పిడి, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



ఎరువుల సమతుల వినియోగం, పంట మార్పిడి విధానం, ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతతో పాటు వరిలో సన్న రకాల సాగు, వాటి ప్రయోజనాలపై ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో.. ఎరువుల సమతుల వినియోగం, పంట మార్పిడి విధానం, ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతతో పాటు వరిలో సన్న రకాల సాగు, వాటి ప్రయోజనాలపై ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అశ్వరావుపేట డివిజనల్ వ్యవసాయ శాఖ సహకారంతో రైతులకు బుధవారం శిక్షణా కార్యక్రమం కల్పించారు. కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా అశ్వరావుపేట డివిజనల్ ఆత్మ చైర్మన్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న యాంత్రీకరణ పథకాల గురించి వివరించారు. అశ్వరావుపేట డివిజనల్ ఏడీ రవికుమార్ మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్ట్రీ చేయించుకోవాలని సూచించారు. విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ శరత్ వరిలో వచ్చే వివిధ తెగుళ్ల నివారణ పద్ధతులను వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త బి.శివ మాట్లాడుతూ.. కూరగాయల పంటలపై అందుబాటులో ఉన్న పథకాలు, పంట మార్పిడి విధానాలను వివరించారు. వరంగల్ డివిజనల్ ఫ్యాక్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఫ్యాక్ట్ సంస్థ ద్వారా రైతులకు అందిస్తున్న ఎరువుల గురించి తెలియజేశారు. ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 120 మంది రైతులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

# గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచుల పాత్ర కీలకం

**ప్రభుత్వ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చోరువ చూపాలి.శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ములుగు జిల్లా బ్యూరో మార్చి 12**

గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందచేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వైద్య సేవలు పొందడానికి జిల్లా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే వారని నేడు ములుగు జిల్లాకు మెడికల్ కళాశాల రావడమే కాకుండా నర్సింగ్ కళాశాల ఏర్పాటు జరిగిందని, 15 మంది ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి ఇక్కడి కళాశాలలోనే వైద్య పట్టా పొందే అవకాశం దక్కిందని, ప్రతి ఒక్కరికి వైద్యం అనేది ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ప్రస్తుతం 60 శాతం కేసులను పరీక్షించి ఇక్కడే వైద్య సేవలు అందిస్తున్నారని, గత మూడు నెలల క్రితం ఏకంగా రెండు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు శాస్త్ర చికిత్సలు చేసి విజయవంతం చేశారని హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు పెన్షన్ మంజూరు విషయంలో ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తీసుకవచ్చిందని ధ్రువీకరణ పత్రం స్థానంలో యు డి ఐ డి కార్డును ప్రవేశపెట్టడం జరిగిందని, దివ్యాంగులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు ఈ కార్డు తప్పనిసరిగా పొంది ఉండాలని అన్నారు. యు డి ఐ డి కార్డు కోసం దివ్యాంగులు మీసేవ కేంద్రాల ద్వారా స్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి గురువారం సామాజిక ఏరియా ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంప్ కు వైద్య పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు జరిగిన అనంతరం 30 రోజుల్లో యు డి ఐ డి కార్డు పోస్ట్ ద్వారా నేరుగా తమ చిరునామాకు చేరుతుందని అనంతరం పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా ప్రతి పీహెచ్సీలో గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్. మహేందర్ జి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మెన్ చింతనిప్పుల చంద్ర కళ, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.?

# కలలో లైంగిక దాడి జరిగిందన్న బాలిక ఎయిర్‌ఫోర్స్ సిబ్బందిని నిర్దోషిగా విడుదల



ఒక బాలికపై ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది లైంగిక దాడికి పాల్పడినట్లు కేసు నమోదైంది. అయితే కోర్టు విచారణ సందర్భంగా ఆమె మాట మార్చింది. తనపై లైంగిక దాడి జరిగినట్లు కలగన్నానని కోర్టుకు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని నిర్దోషిగా కోర్టు విడుదల చేసింది. ఒక బాలికపై ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది లైంగిక దాడికి పాల్పడినట్లు కేసు నమోదైంది. అయితే కోర్టు విచారణ సందర్భంగా ఆమె మాట మార్చింది. తనపై లైంగిక దాడి జరిగినట్లు కలగన్నానని కోర్టుకు తెలిపింది. (ూఅతీ ఖీశీతీఛవ ్రావతీంశీఅఅవశ్రీ ాూఎనబఓవఎ) ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని నిర్దోషిగా కోర్టు విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఎయిర్‌ఫోర్స్‌లో ఎయిర్‌మ్యాన్‌గా పని చేస్తున్న అనురాగ్ శుక్లాకు 2019 ఫిబ్రవరి 10న శివానీ అనే మహిళతో పెళ్లి జరిగింది. కాగా, ఆ ఏడాది మార్చి 9న అక్క ఇంట్లో నిద్రిస్తున్న తనపై బావ అనురాగ్ శుక్లా లైంగిక దాడికి పాల్పడినట్లు శివానీ సోదరి అయిన 15 ఏళ్ల బాలిక ఫిర్యాదు చేసింది. దీంతో ఆగస్ట్ 3న నౌబస్తా పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కేసు నమోదైంది. సెప్టెంబర్ 29న అనురాగ్ శుక్లాను పోలీసులు అరెస్ట్ చేశారు. 19 రోజులు జైలులో ఉన్న తర్వాత అక్టోబర్ 17న ఆయనకు బెయిల్ మంజూరైంది. మరోవైపు పోక్సో ప్రత్యేక కోర్టులో ఏడేళ్ల పాటు ఈ కేసు విచారణ కొనసాగింది. అయితే బావపై లైంగిక ఆరోపణలు చేసిన బాధిత బాలిక కోర్టులో మాట మార్చింది. ఆ రోజు తాను యాంటీబయెటిక్స్ తీసుకున్నానని, రాత్రి వేళ నిద్ర మత్తులో ఉండగా బావ అనురాగ్ తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు కల వచ్చినట్లు చెప్పింది. దీంతో భయంతో మేల్కొని పెద్దగా అరిచినట్లు వెల్లడించింది.

# ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలి






**గ్రామ సభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి.**
**ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.**
**దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చడానికి కృషి చేయాలి.**
**గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించాలి.**
**99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి, 12**

గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ప్రారంభించారు. జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మధ్యాహ్నం మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలను గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటిలో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా ప్రస్తుతం 50 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు. మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీతక్క తెలిపారు.

# ఎంపీపీఎస్ గుర్రాలబావి కంటైనర్ పాఠశాలను ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క





**విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుంది:మంత్రి సీతక్క...బిబి**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 12**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని గుర్రాలబావిలోని ఎంపీపీస్ గుర్రాల బావి కంటైనర్ పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శ్రీ శిశు సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క అనంతరం మాట్లాడుతూ విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుందని అడవిలో జీవిస్తున్న గిరిజన వాసులు కూడా ఉన్నతమైన విద్యను అభ్యాసం చేయాలని సంకల్పంతో 15 లక్షల రూపాయల నిధులతో పాఠశాల భవనం ఏర్పాటు చేశామన్నారు.విద్య లోపం అనేది సమాజంలో ఒక పెద్ద సమస్య.విద్య లోపానికి కారణాలు పేదరికం. విద్య అందుబాటులో మరియు అవగాహన లేవకపోవడం. ప్రభుత్వం మరియు ప్రజల సహకారంతో విద్య లోపాన్ని లేకుండా చేయుటకు ఎంతటి కృషి నైన చేస్తానని తెలిపారు. పాఠశాల ప్రారంభోత్సవం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.బిఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు & మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా మండల గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం.. రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

**మార్చి 12 ( పల్లె వెలుగు )**



లోక్‌సభలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు స్పీకర్ ఓంబిర్లాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. బుధవారం సాయంత్రం జరిగిన మూజువాణి ఓటింగ్‌తో అవిశ్వాసం వీగిపోయింది. ఓటింగ్ అనంతరం సభను గురువారానికి వాయిదావేశారు. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గత నెలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీనిపై మంగళవారం, బుధవారం చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో తీర్మానం వీగిపోయింది. తీర్మానానికి కావాల్సిన సభ్యుల సంఖ్యా బలం లేకపోవడంతో తీర్మానం వీగిపోయింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు చేశారు. 'సభలో ప్రతిపక్ష నేత మాట్లాడటాన్ని ఎవరు డిసైడ్ చేస్తారు. స్పీకరా.. కాదు. మీరే నిర్ణయించుకోవాలి. కానీ, మీకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు జర్మనీ, ఇంగ్లండ్‌లలో ఉంటారు. 16వ లోక్‌సభలో రాహుల్ గాంధీ హాజరుశాతం 52. సగటున 80 శాతం. 17వ లోక్‌సభలో ఆయన హాజరు శాతం 51. సగటున 66 శాతం. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీలు మొత్తం 157.55 గంటలు మాట్లాడారు. అందులో రాహుల్ గాంధీ ఎన్నిగంటలు మాట్లాడారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క





ములుగు జిల్లా బ్యూరో మార్చి 12

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఇటీవల మృతి చెందిన ఇద్దరి కుటుంబాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పరామర్శించారు.ఏటూరునాగారం మండలానికి చెందిన ఎస్కే ముజామిల్ గారి తల్లి గౌసియా బేగం ఇటీవల మృతి చెందగా, అలాగే వీరపూర్ గ్రామానికి చెందిన సోలం సురేష్ గారి తండ్రి సోలమ్ లక్ష్మయ్య కూడా ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఆమె ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒక్క రాత్రే 200 రాకెట్లు ఫైర్ చేసిన హిజ్‌బుల్లా..



బుధవారం రాత్రి హిజ్‌బుల్లా విరుచుకుపడింది. ఒక్క రాత్రే సుమారు 200 రాకెట్లను ఫైర్ చేసింది. ఉత్తర ఇజ్రాయెల్‌ను టార్గెట్ చేసింది. అయితే ఐడీఎఫ్ దళాలు ఆ రాకెట్లను, డ్రోన్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి. జెరుసలాం: లెబనాన్‌కు చెందిన ఉగ్ర సంస్థ హిజ్‌బుల్లా.. బుధవారం రాత్రి ఇజ్రాయెల్‌పై భీకర దాడికి పాల్పడింది. ఒక్క రాత్రే సుమారు 200 రాకెట్ల ను ఫైర్ చేసింది. ఇజ్రాయెల్ ఉత్తరం వైపున ఆ దాడి జరిగింది. దీంతో వేల సంఖ్యలో ఇజ్రాయిలీ ప్రజలు ప్రాణ రక్షణ కోసం షెల్టర్లకు వెళ్లి దాక్కున్నారు. హిజ్‌బుల్లా గత వారం రోజుల్లో తొలి సారి భారీ ఎత్తున బుధవారం రాత్రి దాడి చేసింది. ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై హిజ్‌బుల్లా అటాక్ చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం జరిపిన దాడిలో తొలుత ఒకేసారి సుమారు వందకు పైగా రాకెట్లను ఫైర్ చేసింది. రాత్రి 8 గంటలకు ఆ ఫైరింగ్ జరిగింది. మరో వైపు అదే సమయంలో ఇరాన్ ఓ క్షిపణిని ఇజ్రాయెల్ సెంట్రల్ రీజియన్ దిశగా ఫైర్ చేసింది. ఆ తర్వాత రాత్రంతా హిజ్‌బుల్లా వరుసగా రాకెట్లను విడిచింది. హిజ్‌బుల్లా చేసిన దాడి గురించి తమ ప్రజలకు సరైన సమయంలో అప్‌డేట్ ఇవ్వలేకపోయినట్లు ఐడీఎఫ్ అంగీకరించింది. సోషల్ మీడియాలో వ్యాపించిన సమాచారాన్ని ఇజ్రాయిలీ దళాలు తొలుత పట్టించుకోలేదని తెలిసింది. హిజ్‌బుల్లా దాడి ప్రారంభమైన తర్వాత ఉత్తర ప్రాంత ప్రజలకు మిలిటరీ అప్‌డేట్ సందేశాలు పంపినట్లు తెలిసింది. అయితే అప్పటికే ఆలస్యం జరిగిందని, కానీ ముందుగానే ప్రజలకు హిజ్‌బుల్లా రాకెట్ దాడి గురించి వివరించాల్సి ఉందని ఐడీఎఫ్ అభిప్రాయపడింది. ఐడీఎఫ్ ప్రకారం బుధవారం రాత్రి హిజ్‌బుల్లా సుమారు 200 రాకెట్లను , 20 డ్రోన్లను ఫైర్ చేసింది. దీంట్లో చాలా వరకు రాకెట్లను ఇంటర్‌సెప్ట్ చేశారు. కొన్ని రెసిడెన్షియల్ ప్రాంతాల్లో పడ్డాయి. అన్ని డ్రోన్లను అడ్డుకున్నారు. రాకెట్లు దూసుకొస్తున్న సమయంలో.. లాంచర్లను గుర్తించి వాటిని పేల్చివేసినట్లు ఐడీఎఫ్ చెప్పింది.

# మళ్లీ కట్టెల పొయ్యే శరణ్యం -దేశంలో ముదురుతున్న గ్యాస్ సంక్షోభం

**హోటళ్లకు తీవ్ర వాణిజ్య సిలిండర్ల కొరత**

**మెనూను తగ్గించుకుంటున్న అనేక హోటళ్లు**

**బెంగళూరు పీజీల్లో రెండు పూటలే భోజనం**

**చాలా నగరాల్లో మూతపడుతున్న రెస్టారెంట్లు**

**ప్రత్యామ్నాయ ఇంధనం కోసం అన్వేషణ**



మార్చి 12 (పల్లె వెలుగు)

ప్రయాణికులకు 'రెడీ టు ఈట్ ఫుడ్' ఇవ్వాలని క్యాటరింగ్ యూనిట్లకు ఐఆర్‌సీటీసీ ఆదేశాలు దేశంలో గ్యాస్ సంక్షోభం తీవ్రమవుతున్నది. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సరఫరాలో అంతరాయం కారణంగా ఏర్పడిన ఎల్పీజీ సిలిండర్ల కొరత దేశంలోని అనేక ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం చూపుతున్నది. దేశంలో గ్యాస్ సంక్షోభం తీవ్రమవుతున్నది. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సరఫరాలో అంతరాయం కారణంగా ఏర్పడిన ఎల్పీజీ సిలిండర్ల కొరత దేశంలోని అనేక ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం చూపుతున్నది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ప్రజా క్యాంటీన్లు తమ కార్యకలాపాలపై కోత విధించుకోగా కొన్ని ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లాయి. కొన్ని చోట్ల హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. ప్రత్యేకంగా పట్టణ ప్రాంతాల్లోని రెస్టారెంట్లు తీవ్ర వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటున్నాయి. దీంతో అనేక హోటళ్లు తమ మెనూను తగ్గించుకోక తప్పలేదు. హోటళ్ల నిర్వహణకు అవరోధం ఏర్పడకూడదన్న ఉద్దేశంతో ప్రత్యామ్నాయ వంట పద్ధతులను అవలంబిస్తున్నాయి. ఎల్పీజీ సిలిండర్లను సరఫరా చేయడానికి విక్రేతలు నిరాకరించడంతో వ్యాపారం పూర్తిగా నిలిచిపోయిందని ఢిల్లీలోని వసంత్ కుంజ్‌లో క్లౌడ్ కిచెన్ నిర్వహిస్తున్న గగన్‌దీప్ సింగ్ సప్రా అనే వ్యాపారి తెలిపారు.దోస కౌంటర్లు తొలగింపు?. ముంబైలో గ్యాస్ అధికంగా ఖర్చయ్యే వంటకాలపై ఇప్పటికే కొన్ని రెస్టారెంట్లు కోత విధించాయి. ప్రముఖ రెస్టారెంట్ వసంత్ భువన్‌లో దోస, పావ్ భాజీ తయారుచేసే లైవ్ కౌంటర్లు మూతపడ్డాయి. రెస్టారెంట్‌లో వంటల తయారీకి ఇండక్షన్ స్టవ్‌లు, బొగ్గు ఆధారిత కుంపట్లను ఉపయోగిస్తున్నారు. గ్యాస్ సరఫరా త్వరలో పునరుద్ధరణ కాకపోతే తమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాల్సి వస్తుందని రెస్టారెంట్ యజమానులు తెలిపారు. చెన్నైపై కూడా ఎల్పీజీ కొరత తీవ్ర ప్రభావం చూపుతున్నది. దాదాపు ఐదు లక్షల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారిందని గ్యాస్ పంపిణీ కంపెనీ వర్గాలు తెలిపాయి. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల కోసం చూడాలని హోటళ్లు, పరిశ్రమలకు సూచించినట్లు ఆ వర్గాలు చెప్పాయి. తదుపరి విడత వాణిజ్య సిలిండర్లు మార్చి 28న సరఫరా అయ్యే అవకాశం ఉందని వారు చెప్పారు. తమిళనాడులో ఇప్పటికే అనేక హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడ్డాయి.

# రాహుల్‌గాంధీకి సిగ్గు, గౌరవం ఉంటే ప్రజలకు సమాధానం చెప్పాలి

## ఫిరాయింపులపై కేటీఆర్ ధ్వజం



బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేలుగా గెలిచి, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నిర్ణయం కేవలం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కాకుండా, ఓటర్ల తీర్పును ఘోరంగా అవమానించడమేనని మండిపడ్డారు. వెలుగుమట్ల పేదల భూముల పకనే కాంగ్రెస్ మంత్రుల విల్లాలు ఉన్నాయి. ఆ విల్లాలకు వ్యూ అడ్డు వస్తుందనే కారణంతో పేదల ఇండ్లు కూల్చారు. మంత్రుల బినామీలైన సురేశ్, కిశోర్, దామోదర్‌రావుకు చెందిన రియల్ ఎస్టేట్ లాభాల కోసమే ఈ విధ్వంసం సృష్టించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేలుగా గెలిచి, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నిర్ణయం కేవలం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కాకుండా, ఓటర్ల తీర్పును ఘోరంగా అవమానించడమేనని మండిపడ్డారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ బీ-ఫారంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసినా ఆయనపై అనర్హత వేటు వేయకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. అన్ని ఆధారాలు ఎన్నికల సంఘం వద్ద స్పష్టంగా ఉన్నప్పటికీ, ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక 'చీకటి రోజు' అని అభివర్ణించారు. స్పీకర్ నిర్ణయం వెనుక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర ఒత్తిడి ఉన్నదని కేటీఆర్ ఆరోపించారు. 'రాహుల్ గాంధీకిగానీ, కాంగ్రెస్ పార్టీకిగానీ ఫిరాయింపుల గురించి మాట్లాడే కనీస నైతిక హకు లేదు. రాహుల్‌గాంధీకి కొంచెమైనా సిగ్గు, గౌరవం ఉంటే.. ఈ అప్రజాస్వామిక చర్యలపై ప్రజలకు సమాధానం చెప్పాల'ని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో బుధవారం మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, జోగు రామన్న, కర్నె ప్రభాకర్, తాతా మధు, విప్ వివేకానందగౌడ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాగిడి లక్ష్మారెడ్డి, తలసాని సాయికిరణ్‌యాదవ్‌తో కలిసి మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ కార్యాలయం నుంచి ఆర్డర్ కాపీ ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. పార్టీ మారిన పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. పది మంది అనర్హత పిటిషన్లపై ఇచ్చిన తీర్పు కాపీ రాగానే హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి న్యాయస్థానంలోనే దీనిపై తేల్చుకుంటామని, ప్రజలు ఇచ్చిన తీర్పును కాలరాసే అధికారం ఎవరికీ లేదని హెచ్చరించారు.

# కీసర, మేడ్చల్ నియోజకవర్గం




మేడ్చల్ జిల్లా కీసర :

బల్దేవ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భరోసా విద్యార్థుల భవిష్యత్తుకు అండగా బల్దేవ్ ఫౌండేషన్ ఉంటుందన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరిక్షలో మంచి ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి ఉన్నత చదువులకు అండగా ఉంటామన్నా బల్దేవ్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ కీసర మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అండగా నిలుస్తామని బల్దేవ్ ఫౌండేషన్ భరోసా కల్పించింది. చదువు లో రానిస్తు ఆర్థికంగా ఇబ్బందిలు కలిగిన పేద విద్యార్థులకు అండగా నిలుస్తుందని బల్దేవ్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ మేరకు పదవ తరగతి పరిక్షలో మంచి ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి ఉన్నత చదువులకు అండగా ఉంటామని పాఠశాల హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.బల్దేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరంగా ఉండే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదువు దూరం కావద్దు అనే సంకల్పంతో బల్దేవ్ ఫౌండేషన్ ఉందని, చదువుతోనే ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని గోవర్ధన్ రెడ్డి అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి మాట్లాడుతూ యువకులు ఫౌండేషన్ లా ద్వారా ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు సహాయం చేయాలని ఉద్దేశంతో ముందుకు రావడం చాలా ఆదర్శనీయమని బల్దేవ్ యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బల్దేవ్ ఫౌండేషన్ జెనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి,కోశాధికారి సందీప్ పటేల్, సభ్యులు భాను ముదిరాజ్, మణికంఠ గౌడ్, శ్రావణ్ రెడ్డి, తేజ గౌడ్, ప్రిన్సిపల్ రామ్ రెడ్డి,గ్రా.జు.ఎ. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల వ్యవసాయ పరిశోధనా కేంద్రం సందర్శన




కేసముద్రం, మార్చి 12

విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించేందుకు మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పర్యవేక్షణలో గురువారం ఆ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు మల్యాలలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేల పరీక్ష ప్రాధాన్యత, రసాయన ఎరువుల వినియోగాన్ని ఎలా తగ్గించాలి, సేంద్రియ వ్యవసాయాన్ని ఎలా పెంపొందించాలనే అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. పర్యటనలో భాగంగా వ్యవసాయ నిపుణులు విద్యార్థులకు పంటల సాగులో నేల ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరించారు. సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల పంటల దిగుబడి మెరుగుపడటంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ పర్యటనలో 8వ తరగతి విద్యార్థులతో పాటు మార్గదర్శక ఉపాధ్యాయులు అబ్దుల్ హఫీజ్, సుభాష్ పాల్గొన్నారు. విద్యార్థులు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో నిర్వహిస్తున్న పలు ప్రయోగాలను ఆసక్తిగా పరిశీలించి నిపుణులను ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు.

పల్లె వెలుగు

# వలస పాలకుల వంచనలు -వేల కేసులు

నీళ్లు, నిధులు, నియామకాల్లోనే కాకుండా ఇతర అంశాల్లో, శాఖల్లో ఏ సమస్య వచ్చినా, కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కానీ, రాష్ట్రంలో అధికారంలో చెలాయించిన కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు కానీ అస్సలు పట్టించుకోలేదు. ఆ నాయకుల అన్యాయ పాలన, అక్రమాలు, తెలంగాణ ప్రజల మీద వ్యతిరేకత కొనసాగాయి. ఆంధ్రా నేతల పాలనలో అవినీతి రాజ్యమేలింది. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఆపలేదు. నీళ్లు, నిధులు, నియామకాల్లోనే కాకుండా ఇతర అంశాల్లో, శాఖల్లో ఏ సమస్య వచ్చినా, కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కానీ, రాష్ట్రంలో అధికారంలో చెలాయించిన కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు కానీ అస్సలు పట్టించుకోలేదు. ఆ నాయకుల అన్యాయ పాలన, అక్రమాలు, తెలంగాణ ప్రజల మీద వ్యతిరేకత కొనసాగాయి. ఆంధ్రా నేతల పాలనలో అవినీతి రాజ్యమేలింది. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఆపలేదు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంతో విలీనం (అసందర్భపు పెండ్లి) చేసిన నెహ్రూ ఆ తర్వాత ఆరేండ్లు ప్రధాన మంత్రిగా ఉండి కూడా ఈ అన్యాయాలను పట్టించుకోలేదు. తర్వాత ఇందిరాగాంధీ హయాంలో తెలంగాణ నాయకులు ఫిర్యాదులు చేస్తే కుమార్ లలిత్, వశిష్ఠ భార్గవ కమిటీలు వేసి చేతులు దులుపుకొన్నారు. 1969లో ఏడాదిపాటు సుదీర్ఘంగా జరిగిన ఉద్యమం తర్వాత కూడా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తెలంగాణను పట్టించుకోలేదు. పైగా 1964లో ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలి హోదాలో కాసు బ్రహ్మానందరెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు శాంతియుతంగా ఊరేగింపు చేస్తుండగా కాసు బ్రహ్మానందరెడ్డి పోలీసు కాల్పులు జరిపించి ప్యారడైజ్ రోడ్డు మీద రక్తపుటేరులు పారించారు. అంతకుముందు కూడా ఆంధ్ర, రాయలసీమ నుంచి నేరస్థులను రప్పించి రోడ్ల మీద పబ్లిక్‌గా వందల మంది అమాయకులను చంపించి, గుడిసెలు తగలబెట్టించి, ఆ నేరాలను ఉద్యమకారులకు ఆపాదించి వందల మంది తెలంగాణ యువతను జైళ్లల్లో బంధించారు. ఇక తర్వాత రాజీవ్‌గాంధీ హయాంలో ఆరేండ్లు తెలంగాణ ప్రాంతం ఆంధ్రా పాలకుల ఏలుబడిలో మరింత నష్టాలు చవిచూసింది. దాదాపు 43 ఏండ్లు ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చెలాయించిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకుల నిర్లక్ష్యంతో రాష్ట్ర నాయకులు ఈ ప్రాంత ప్రజలకు నరకం చూపించారు. అందరు ప్రాంతేతర ముఖ్యమంత్రులు వివక్ష చూపినా, వారిలో నలుగురు మాత్రం క్రూరత్వంతో తెలంగాణ ప్రజలను హింసించారు. తెలంగాణకు సంజీవరెడ్డి ప్రమాణం చేసిన రక్షణలు కల్పించకుండా, ప్రాజెక్టులు మూలన పడేసి, అన్యాయాలకు రాజమార్గం కల్పించారు. కాసు బ్రహ్మానందరెడ్డి వందల మంది ఉద్యమకారులను, సామాన్య ప్రజలను కూడా చంపించారు. ఇక సెటిలర్ అయిన జలగం వెంగళరావు పాలనలో ఉద్యోగాలు పూర్తిగా ఆంధ్రులకు ధారాదత్తం చేసి, పోలీసు బలగాలతో నిరసనకారులను అణచివేశారు. పైగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రం చేస్తే, హైదరాబాద్ నగరాన్ని పూర్తిగా తగలబెట్టి వెళ్తానని శపథం చేశారు. ఇక వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తెలంగాణ జలవనరుల దోపిడీకి పాల్పడ్డారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి డబ్బు మూటలు పంపించి, చాలా విజయవంతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని అడ్డుకున్నారు. తెలుగుదేశం నాయకుడు చంద్రబాబునాయుడు సొంత మామనే వెన్నుపోటు పొడిచి, అధికారం లాక్కున్న వ్యక్తి. ఇక తనకు పరాయివారైన తెలంగాణ ప్రజల మీద జాలి తలుస్తారా? అప్పుడే కాదు 30 ఏండ్ల తర్వాత ఇప్పటికి కూడా తెలంగాణకు చంద్రబాబు బద్ధ వ్యతిరేకి. ఇక్కడ ఒక మాట చెప్పుకోవాలి. 'పకోడీలు బ్రహ్మాండంగా చేసేవాడికి అవి చెయ్యటమే వస్తుంది. ప్రసాదం, పులిహోర చేయటం రాదు!' అలాగే కుట్రపూరితంగా వెన్నుపోటుతో మామను వంచించి, ఎమ్మెల్యేలను కొని, కుటుంబాన్ని భయపెట్టి గద్దెనెక్కిన బాబు.. ఈరోజు వరకు అవే విధానాలు పాటిస్తున్నారు. అధికారం వచ్చిన తర్వాత అవినీతి తప్ప చంద్రబాబు ఆలోచనలు ఇంకో విషయం మీద ఉండవు. కేవలం ఉమ్మడి రాష్ట్రంలో 9 ఏండ్లు, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేండ్లు, మొత్తం 14 ఏండ్లు మాత్రమే అధికారంలో ఉన్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోని రాజకీయ నాయకులందరిలో అత్యంత ధనవంతుడు ఎలా అయ్యారు? 30 ఏండ్లుగా పార్టీని ఎలా నిలుపు కొంటున్నారు? ఆలోచించాల్సిన




విషయం కదా! చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ యువకులపై నక్సలైట్లు అనే ముద్రవేసి చంపించటం, తన వర్గంలోని ధనవంతులతో హైదరాబాద్, తెలంగాణ జిల్లాల్లో కార్పొరేట్ విద్యాసంస్థలు, కార్పొరేట్ దవాఖానలు తెరిపించి, ఇక్కడి ప్రజలను దోచుకున్నారు. చంద్రబాబు ఎక్కడ పరిపాలన చేస్తే అక్కడ ధనవంతులు కుబేరులుగా మారటం, బీదవారు కుచేలులుగా మారటం తెలంగాణలో చూశాం, ఇప్పుడు ఆంధ్రా ప్రజలు అనుభవిస్తున్నారు. ఇక 1983 నుంచి 2014 వరకు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు చేసిన అన్యాయాలను నేరాలు-ఘోరాలు శీర్షికతో ఏండ్ల తరబడి అచ్చువేయవచ్చు. తెలంగాణ నాయకులు కేంద్రానికి ఫిర్యాదులు చేసీ చేసీ అలసిపోయి, న్యాయస్థానాలను కూడా ఆశ్రయించారు. కానీ బాబు గారు పెద్ద దార్శనికుడు కదా! అప్పటికే తెలంగాణ కోర్టులన్నీ కింది స్థాయి నుంచి, న్యాయమూర్తి స్థాయి వరకు ఆంధ్ర, రాయలసీమ వారితో నిండిపోయాయి. నిజానికి విలీన సమయంలో ఇక్కడి హైకోర్టును అలాగే ఉంచి, మిగతా రెండు ప్రాంతాలకు రెండు శాఖలను ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగింది. కానీ అతి తెలివి ఆంధ్రా నాయకులు తమిళనాడుతో కలిసి ఉన్నప్పుడు, వారితో కొట్లాడి గుంటూరులో హైకోర్ట్ శాఖను ఏర్పర్చుకున్నారు. కానీ ఇక్కడ అలా చేయకుండా గుంటూరు శాఖను కూడా మూసివేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాల వారీ నియామకాలు ఎట్లా ఉన్నాయో గమనిస్తే, వారి అన్యాయ పాలన విజయవంతంగా ఎలా నడిచిందో తెలుస్తుంది. పై పట్టికను చూడండి. న్యాయ వ్యవస్థలోనే ఇంత అక్రమ నియామకాలు జరిగితే, ఇంక మిగతా వ్యవస్థలు ఎలా ఉంటాయి? కొన్ని ఫిర్యాదులు విని ఎన్టీ రామారావు తన హయాంలో ఉద్యోగాల గురించిన సమాచారం సంగ్రహంగా కావాలని గిర్‌గ్లానీ అనే ఐఏఎస్ అధికారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. తెలంగాణ వారికి జరిగిన అన్యాయాలను ఆయన ఎంతో శ్రద్ధగా కష్టపడి బయటకు తీసి నివేదిక తయారు చేశారు. కానీ తెలంగాణ దురదృష్టం ఏమిటంటే, ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించే సరికి మామగారిని దించేసి అల్లుడు గారు ముఖ్యమంత్రి పీఠమెక్కారు! ఆ తర్వాత ఏం జరిగింది? ఎంతో సంగ్రహంగా ఉన్న నివేదిక చెత్తబుట్ట పాలయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర- రెండు ప్రాంతాలకు జరిగిన అన్యాయం ఏమిటంటే సంపన్న తెలంగాణ దోపిడీకి గురయింది. 1956 నుంచి 2014 వరకు ఎక్కువ కాలం వారే అధికారంలో ఉన్నప్పటికీ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు అనాథల్లాగానే మిగిలాయి. అవినీతి ద్వారా దోచుకున్న సంపాదన ఆ రెండు ప్రాంతాల నాయకుల వ్యక్తిగత సంపద అయిపోయింది. కరువుసీమ రాయలసీమలో రెండెకరాలు మాత్రమే ఉన్న నాయకుడు కూడా రెండు వందల మంది శాసనసభ్యుల్ని శాసించగలిగిన సంపన్నుడయ్యారు. 1956 నుంచి తెలంగాణలో మితంగా, తాము విలాసవంత జీవితాన్ని గడిపే నాయకులుగా ఎదిగిన ఈ వలస పాలకులు తెలంగాణలోని 9 జిల్లాలు వెనుకబడ్డాయని నివేదికలు పంపి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆ నిధులు కూడా మెక్కారు. 1956 నుంచి 1991 వరకు రూ. 21 కోట్ల మిగులు ఉంటే దానిని మార్చివేసి రూ. 52 కోట్ల లోటుగా చూపించారు. రూ. 120 కోట్ల సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ సమైక్య పాలనలో వెనుకబాటు ప్రాంతంగా మారితే, 1941లో ఆంధ్రుల సోదరులు తమిళులు సూచించిన పోలవరం ప్రాజెక్టు నేటికీ పూర్తి కానేలేదు. హైదరాబాద్‌ను తమ నాయకులే అభివృద్ధి చేశారని చెప్పుకొంటూ కొమ్ముకాసే ఆంధ్రా ప్రజలు కొందరు, ఆ నాయకులే తమ ప్రాంతాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదు? అనే విషయం ఆలోచించరు, నిలదీయరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి, తాము బాగుపడ్డారు వలస పాలకులు.విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేండ్లు, మొత్తం 14 ఏండ్లు మాత్రమే అధికారంలో ఉన్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోని రాజకీయ నాయకులందరిలో అత్యంత

ధనవంతుడు ఎలా అయ్యారు? 30 ఏండ్లుగా పార్టీని ఎలా నిలుపు కొంటున్నారు? ఆలోచించాల్సిన విషయం కదా! చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ యువకులపై నక్సలైట్లు అనే ముద్రవేసి చంపించటం, తన వర్గంలోని ధనవంతులతో హైదరాబాద్, తెలంగాణ జిల్లాల్లో కార్పొరేట్ విద్యాసంస్థలు, కార్పొరేట్ దవాఖానలు తెరిపించి, ఇక్కడి ప్రజలను దోచుకున్నారు. చంద్రబాబు ఎక్కడ పరిపాలన చేస్తే అక్కడ ధనవంతులు కుబేరులుగా మారటం, బీదవారు కుచేలులుగా మారటం తెలంగాణలో చూశాం, ఇప్పుడు ఆంధ్రా ప్రజలు అనుభవిస్తున్నారు. ఇక 1983 నుంచి 2014 వరకు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు చేసిన అన్యాయాలను నేరాలు-ఘోరాలు శీర్షికతో ఏండ్ల తరబడి అచ్చువేయవచ్చు. తెలంగాణ నాయకులు కేంద్రానికి ఫిర్యాదులు చేసీ చేసీ అలసిపోయి, న్యాయస్థానాలను కూడా ఆశ్రయించారు. కానీ బాబు గారు పెద్ద దార్శనికుడు కదా! అప్పటికే తెలంగాణ కోర్టులన్నీ కింది స్థాయి నుంచి, న్యాయమూర్తి స్థాయి వరకు ఆంధ్ర, రాయలసీమ వారితో నిండిపోయాయి. నిజానికి విలీన సమయంలో ఇక్కడి హైకోర్టును అలాగే ఉంచి, మిగతా రెండు ప్రాంతాలకు రెండు శాఖలను ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగింది. కానీ అతి తెలివి ఆంధ్రా నాయకులు తమిళనాడుతో కలిసి ఉన్నప్పుడు, వారితో కొట్లాడి గుంటూరులో హైకోర్ట్ శాఖను ఏర్పర్చుకున్నారు. కానీ ఇక్కడ అలా చేయకుండా గుంటూరు శాఖను కూడా మూసివేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాల వారీ నియామకాలు ఎట్లా ఉన్నాయో గమనిస్తే, వారి అన్యాయ పాలన విజయవంతంగా ఎలా నడిచిందో తెలుస్తుంది. పై పట్టికను చూడండి. న్యాయ వ్యవస్థలోనే ఇంత అక్రమ నియామకాలు జరిగితే, ఇంక మిగతా వ్యవస్థలు ఎలా ఉంటాయి? కొన్ని ఫిర్యాదులు విని ఎన్టీ రామారావు తన హయాంలో ఉద్యోగాల గురించిన సమాచారం సంగ్రహంగా కావాలని గిర్‌గ్లానీ అనే ఐఏఎస్ అధికారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. తెలంగాణ వారికి జరిగిన అన్యాయాలను ఆయన ఎంతో శ్రద్ధగా కష్టపడి బయటకు తీసి నివేదిక తయారు చేశారు. కానీ తెలంగాణ దురదృష్టం ఏమిటంటే, ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించే సరికి మామగారిని దించేసి అల్లుడు గారు ముఖ్యమంత్రి పీఠమెక్కారు! ఆ తర్వాత ఏం జరిగింది? ఎంతో సంగ్రహంగా ఉన్న నివేదిక చెత్తబుట్ట పాలయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర- రెండు ప్రాంతాలకు జరిగిన అన్యాయం ఏమిటంటే సంపన్న తెలంగాణ దోపిడీకి గురయింది. 1956 నుంచి 2014 వరకు ఎక్కువ కాలం వారే అధికారంలో ఉన్నప్పటికీ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు అనాథల్లాగానే మిగిలాయి. అవినీతి ద్వారా దోచుకున్న సంపాదన ఆ రెండు ప్రాంతాల నాయకుల వ్యక్తిగత సంపద అయిపోయింది. కరువుసీమ రాయలసీమలో రెండెకరాలు మాత్రమే ఉన్న నాయకుడు కూడా రెండు వందల మంది శాసనసభ్యుల్ని శాసించగలిగిన సంపన్నుడయ్యారు. 1956 నుంచి తెలంగాణలో మితంగా, తాము విలాసవంత జీవితాన్ని గడిపే నాయకులుగా ఎదిగిన ఈ వలస పాలకులు తెలంగాణలోని 9 జిల్లాలు వెనుకబడ్డాయని నివేదికలు పంపి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆ నిధులు కూడా మెక్కారు. 1956 నుంచి 1991 వరకు రూ. 21 కోట్ల మిగులు ఉంటే దానిని మార్చివేసి రూ. 52 కోట్ల లోటుగా చూపించారు. రూ. 120 కోట్ల సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ సమైక్య పాలనలో వెనుకబాటు ప్రాంతంగా మారితే, 1941లో ఆంధ్రుల సోదరులు తమిళులు సూచించిన పోలవరం ప్రాజెక్టు నేటికీ పూర్తి కానేలేదు. హైదరాబాద్‌ను తమ నాయకులే అభివృద్ధి చేశారని చెప్పుకొంటూ కొమ్ముకాసే ఆంధ్రా ప్రజలు కొందరు,ఎక్కువ కాలం వారే అధికారంలో ఉన్నప్పటికీ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు అనాథల్లాగానే మిగిలాయి. అవినీతి ద్వారా దోచుకున్న సంపాదన ఆ రెండు ప్రాంతాల నాయకుల వ్యక్తిగత సంపద అయిపోయింది. కరువుసీమ రాయలసీమలో రెండెకరాలు మాత్రమే ఉన్న నాయకుడు కూడా రెండు వందల మంది శాసనసభ్యుల్ని శాసించగలిగిన సంపన్నుడయ్యారు. 1956 నుంచి తెలంగాణలో మితంగా, తాము విలాసవంత జీవితాన్ని గడిపే ఆ నాయకులే తమ ప్రాంతాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదు? అనే విషయం ఆలోచించరు, నిలదీయరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి, తాము బాగుపడ్డారు వలస పాలకులు.

## రిటైర్డ్ ఉద్యోగులంటే ముఖ్యమంత్రికి ఎందుకు అంత చిన్న చూపు: మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయలు, రిటైర్డ్ ఉద్యోగులపై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులంటే ముఖ్యమంత్రికి ఎందుకు అంత చిన్న చూపు: మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయలు, రిటైర్డ్ ఉద్యోగుల పై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును కలిసి వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ తీరు వల్ల బెన్‌ఫిట్లు , పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని , వందల సంఖ్యలో అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బులు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు, అందాల పోటీల కోసం వందల కోట్లు, తన సోకుల కోసం నిర్వహించే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు 100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు, వివిధ రాష్ట్రాల్లో వందల కోట్లతో పత్రిక ప్రకటనలు ఇచ్చే రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 98 వేల కోట్లకు టెండర్లు పిలిచారని, బడా కాంట్రాక్టర్లకు 40 వేల కోట్లు చెల్లించారని , కానీ ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, బెనిఫిట్స్ కోసం మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కమీషన్లు రావు కాబట్టి వీరికి బకాయిలు చెల్లించడం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు.

## ఆదిత్య ధర్ బర్త్‌డే.. భర్తపై ఎమోషనల్ పోస్ట్ పెట్టిన యామీ గౌతమ్



బాలీవుడ్ స్టార్ నటి యామీ గౌతమ్ తన భర్త, ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ పుట్టినరోజును పురస్కరించుకుని సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకుంది. బాలీవుడ్ స్టార్ నటి యామీ గౌతమ్ తన భర్త, ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ పుట్టినరోజును పురస్కరించుకుని సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకుంది. మార్చి 12న ఆదిత్య పుట్టినరోజు సందర్భంగా, తన జీవితంలో ఆయనకు ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ "నా జీవితంలో నువ్వు ఎంత ముఖ్యమో చెప్పడానికి మాటలు సరిపోవు, నా సర్వస్వం అయిన ఆదిత్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చింది. ఈ పోస్ట్‌తో పాటు వారు గతంలో పర్వత ప్రాంతాల్లో గడిపిన మధుర క్షణాలకు సంబంధించిన ఫోటోలను, జిమ్‌లో దిగిన ఒక సరదా మిర్రర్ సెల్ఫీని కూడా అభిమానులతో యామీ పంచుకోవడంతో అవి కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి.వీరిద్దరి ప్రయాణం 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' సినిమా షూటింగ్ సమయంలో ప్రారంభం కాగా, 2021లో హిమాచల్ ప్రదేశ్‌లో అత్యంత సాదాసీదాగా వివాహం చేసుకున్న ఈ జంటకు 2024 మే నెలలో వేదవిద్ అనే కుమారుడు జన్మించాడు. ప్రస్తుతం వృత్తిపరంగా కూడా ఈ జంట ఎంతో బిజీగా గడుపుతున్నారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన భారీ యాక్షన్ చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' మార్చి 19న విడుదల కాబోతుండగా, ఇందులో యామీ గౌతమ్ ఒక ప్రత్యేకమైన అతిథి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇటీవల 'హక్' సినిమాతో తన నటనకు విమర్శకుల ప్రశంసలు అందుకున్న యామీ, ఆదిత్య పుట్టినరోజున చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com